




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :215 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 08 - ఫబ్రవరి - 2026


## ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు... సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

సీఎం చంద్రబాబును ఆహ్వానించిన

ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఆలయ ప్రతినిధులు

భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం

మహానంది బ్రహ్మోత్సవాలకు కూడా ముఖ్యమంత్రికి అందిన ఆహ్వానం

అమరావతి : ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేశ్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు నేడు అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో మిగతా..2లో

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు: హరీశ్‌రావు



కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 7 : కాంగ్రెస్ లపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రెండున్నరేళ్లలో గజ్వేల్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ఫైర్ అయ్యారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గజ్వేల్ రోడ్డుకు గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే గజ్వేల్‌ని అభివృద్ధి చేశామని.. మిగతా..2లో

## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు... కదిలిపోయిన పవన్ కల్యాణ్



2

- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర

### కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న రేవంత్ రెడ్డి...

# తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్న

- ముఖ్యమంత్రికి చేతకాక తమపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం
- మోదీని అడ్డుకోవడం కోసం సోనియా, కేసీఆర్ కుటుంబం కలిసిందన్న కిషన్ రెడ్డి
- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు.



హైదరాబాద్: **(విజేత) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులను ఎప్పుడు అరెస్టు చేస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రశ్నించడం తెలిసిందే. వారిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రికి చేతకాక వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కానీ బాధ్యతారాహిత్యంతో తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌తో కలిసి ఉన్నామని చెప్పుకోవాలని వ్యాఖ్యానించారు. కిషన్ రెడ్డి వల్లనో, కేంద్ర ప్రభుత్వం వల్లనో చర్యలు తీసుకోవడం లేదని మాపై నిందలు వేయవద్దని అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మిగతా..2లో

### రాజధాని అభివృద్ధికి కేంద్రం

# పూర్తి సహకారం

- 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.
- ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840 కోట్లు కేటాయించారన్నారు.



2లో

రాజమహేంద్రవరం, **(విజేత)** : ఫిబ్రవరి 7: కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ (గ్రావీ వీశీఎ) నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు.

## చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది- రైతులకు నష్టం లేదు‘



2

- అమెరికా, భారత్ ట్రేడ్ డీల్‌పై పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు
- ఇరు దేశాల బంధాల మధ్య ఇది సువర్ణాధ్యాయమన్న కేంద్రమంత్రి

ఢిల్లి : భారత్ అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థికాభివృద్ధి దిశలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. ఈ రోజు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని ఆయన పేర్కొన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ఒప్పందం వల్ల రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కళాకారులు,

### రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ- 1980లోనే

# ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు

పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం

అది ఎన్నికల సంఘం పరిధిలోని అంశం

1980లోనే సోనియాకు ఓటు హక్కు వచ్చిందనే ఆరోపణ అబద్ధం

ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా తరపు న్యాయవాదులు



ఢిల్లి : **(విజేత) :** భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరఫు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే న్యూఢిల్లీ పరిధిలో ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని ఢిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన ఢిల్లీలోని మెజిస్టీరియల్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు ఢిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. మిగతా..2లో

### బస్తర్ లో భయం పోయింది- ప్రభుత్వ చర్యల వల్ల

# మావోయిస్టులు లొంగిపోతున్నారు

బస్తర్ లో పండుమ్ కార్యక్రమంలో రాష్ట్రపతి

నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేసిన ముర్ము



2 లో

ఢిల్లి :**(విజేత) :** నక్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్ లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్స లైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం ఛత్తీస్ గఢ్ లోని జగదల్‌పుర్ లో మూడు రోజుల బస్తర్ ‘పండుమ్‘ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు. “బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం అనే ముప్పు కారణంగా ఈ ప్రాంతం ఎన్నో సంవత్సరాలుగా నష్టపోయింది. అత్యధికంగా యువత, గిరిజనులు, దళితులే నష్టపోయారు.

## 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా



2

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్న జగ్గారెడ్డి
- ఉచిత బస్సు పథకంపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం
- ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోందని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే ఉచిత బస్సు పథకంతో మహిళలు ఘర్షణలకు దిగుతున్నారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. 60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా అని వ్యాఖ్యానించారు.

### మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు

# పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా

- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్ లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి



వివరాలు 2లో..

హైదరాబాద్: :**(విజేత) :** ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

### సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు

# అధికారుల అంచనా



2లో

- మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు
- శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు
- జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన
- వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన

మొదటి పేజీ తరువాయి

## కేసీఆర్‌ను కాపాడుతున్నారన్న రేవంత్ రెడ్డి...

# తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటానంటే రేవంత్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది ముఖ్యమంత్రి, ఇక్కడి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. తన పేరు లేదా కేంద్రం పేరు చెప్పి రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్కరోజైనా రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీని అడ్డుకోవడం కోసం సోనియా గాంధీ కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఒక్కటయ్యాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## రాజధాని అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం

ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. గతంలో దేశవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బడ్జెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. కేంద్ర సహకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్ తొలిసారిగా రూ.52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు...

# కదిలిపోయిన పవన్ కళ్యాణ్

అమరావతి : "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## ఈ నెల 8 నుంచి 18 వరకు శ్రీశైలంలో

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికతో పాటు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా హాజరుకావాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబును ఆహ్వానించారు.

## 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా

ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం సరికాదని అన్నారు. బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్లు ఎక్కువగా ఉన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ తమ ప్రభుత్వం క్రమంగా అన్ని హామీలను నెరవేరుస్తోందని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రూ.300 కోట్లు తీసుకువస్తానని అన్నారు. 2013లో 5,500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చానని గుర్తు చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తాను కాంగ్రెస్ పార్టీ కోసం తెలంగాణ మొత్తం తిరుగుతానని అన్నారు.

## సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది. మేడారంతో పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు. జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు: హరీశ్‌రావు

### భూముల ధరలు పెరిగాయి..

నిన్న ఓ బీజేపీ ఎంపీ గజ్వేల్‌కు వచ్చి కేసీఆర్ హయాంలో రూ.50వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని.. మిషన్ కాకతీయ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక గజ్వేల్‌లో భూముల ధరలు పెరిగాయని.. కానీ రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక బంగారం ధర పెరిగి, భూముల ధరలు పడిపోయాయని ఎద్దేవా చేశారు. మొత్తం తెలంగాణను కేసీఆర్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని.. రెండేళ్ల పాలనలో రేవంత్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు.

### బీజేపీ ప్రభుత్వంలో పాల ధరలు, జీఎస్టీలు పెరిగాయి..

కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లకు రేవంత్‌రెడ్డి ఇప్పుడు రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఇచ్చిన పథకాలనే ప్రారంభించారని హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం పాల ధరలు, జీఎస్టీలు పెంచింది తప్ప.. చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్నికలు వస్తే పైసలు బాగా పంచుతారని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజా సమస్యలను తాను పరిష్కరించానని.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏమీ చేయలేదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరెన్ని పైసలిచ్చినా, కాళ్లు మొక్కినా సరే.. బీఆర్ఎస్ అభ్యర్థులకే ఓటువేయాలని ఈ సందర్భంగా హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం.. ఇది చారిత్రక ఘట్టం

మొదటి పేజీ తరువాయి

ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు

మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా సోనియాగాంధీ తరఫున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్షికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నేకు తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

### పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం

"వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను గతంలో ఢిల్లీ మెజిస్ట్రీరియల్ కోర్టు తప్పుపట్టింది. పౌరసత్వంతో ముడిపడిన వ్యవహారాలన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తాయని ఆ కోర్టు వ్యాఖ్యానించింది. ఓటరు జాబితాకు సంబంధించిన అంశంపై ఎన్నికల సంఘానికే ప్రత్యేక హక్కు ఉంటుంది. దీనిపై ఐపీసీ/బీఎన్ఎస్‌లోని సెక్షన్ల ముసుగులో వికాస్ త్రిపాఠి లాంటి వ్యక్తులు దాఖలు చేసే ప్రైవేటు పిటిషన్లను క్రిమినల్ కోర్టులు పర్యవేక్షించడం సరికాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329లో ఉన్న అధికారాల వికేంద్రీకరణ సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. ఎన్నికల ప్రక్రియలోకి న్యాయస్థానాల జోక్యాన్ని ఆర్టికల్ 329 నిలువరిస్తుంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టులో వాదన వినిపించారు.

### పాతికేళ్ల కిందటి ఆరోపణనే వికాస్ రీసైకిల్ చేశారు"

"ఎప్పుడో 25 ఏళ్ల క్రితం సోనియాగాంధీపై చేసిన పాత ఆరోపణ ఇది. రాజకీయ దురుద్దేశంతో దాన్నే ఇప్పుడు మళ్లీ రీసైకిల్ చేసి, వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ వేశారు. ఆరోపణను బలపర్చే ఆధారాలను కోర్టుకు వికాస్ త్రిపాఠి అందించలేకపోయారు. సోనియాగాంధీ దరఖాస్తు చేయడం వల్లే 1980లో ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారనే ఆరోపణను వికాస్ చేశారు. కానీ 1980లో ఏ తేదీన ఓటు కోసం సోనియాగాంధీ అప్లై చేశారు ? ఆ దరఖాస్తులో ఉన్న సమాచారం ఏమిటి ? అనే వివరాలను వికాస్ చెప్పలేకపోతున్నారు. ఆ ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను వికాస్ ఇప్పటిదాకా తన ఫిర్యాదుకు జతపర్చలేదు. కనీసం ఆ ఆధారాలను పొందే ప్రయత్నం చేస్తున్నాను అని కూడా వికాస్ చెప్పడం లేదు. ఫామ్ 6తో అప్లై చేసి, 1980లో సోనియాగాంధీ ఓటుహక్కును పొందారు అనేలా తప్పుదోవ పట్టించే వాదనను వికాస్ వినిపిస్తున్నారు. దీంతో ఊహాత్మకంగా, రాజకీయ దురుద్దేశంతో, ఆధారాలు లేకుండానే ఈ ఆరోపణను వికాస్ చేశారని తేటతెల్లం అవుతోంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టుకు తెలిపారు.

### 40 ఏళ్ల కిందటి ఆధారాలు తేవడం అసాధ్యం

"సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చి దాదాపు 40 ఏళ్లు గడిచిపోయాయి. ఇంత పెద్ద గ్యాప్ తర్వాత, 40 ఏళ్ల కిందటి ఓట్ల రికార్డును సేకరించి, ఆధారాలను సమర్పించడం అనేది ఎవరికీ సాధ్యమయ్యే విషయం కాదు. అందుకే ఇది చెల్లుబాటు కాని అభియోగం. దీన్ని కోర్టు ఉపేక్షించకూడదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అనేది జీవిత భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛ గురించి చెబుతుంది. ఈ తరహా పిటిషన్లు ఆర్టికల్ 21 స్ఫూర్తికి భంగం కలిగిస్తాయి. కాబట్టి దీన్ని కోర్టు తిరస్కరించాలి" అని న్యాయస్థానాన్ని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు కోరారు.

# బస్తర్ లో భయం పోయింది- ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు లొంగిపోతున్నారు

మొదటి పేజీ తరువాయి

మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక చర్యల వల్ల భయం, అనుమానాల వాతావరణం ముగిసింది. మావోయిస్టులతో సంబంధం ఉన్న చాలా మంది ఇప్పుడు హింసను విడిచిపెడుతున్నారు. నేడు, బస్తర్‌లో అభివృద్ధి జరుగుతోంది. సంవత్సరాలుగా మూసివేసిన పాఠశాలలు తిరిగి తెరుస్తున్నారు. దీంతో పిల్లలు చదువుకుంటున్నారు. అలాగే రోడ్లు నిర్మిస్తున్నారు. ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన వారిని నేను స్వాగతిస్తున్నా" అని ద్రౌపదీ ముర్ము తెలిపారు.

### వారు రాజ్యాంగంపై విశ్వాసం ఉంచాలి : ముర్ము

గతంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని స్వీకరించిన వారు ఇప్పుడు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని ద్రౌపది ముర్ము తెలిపారు. వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోందని అన్నారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. ఇలా తిరిగి వచ్చినవారు రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని అన్నారు. శాంతి మార్గం నుంచి దారి మళ్లించాలనుకునే వారి మాటల విని మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఒడిశాలోని చిన్న గ్రామం నుంచి వచ్చిన ఒక కుమార్తె ఈ రోజు రాష్ట్రపతిగా మాట్లాడుతుండటం భారత ప్రజాస్వామ్య బలాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. వారికి అంతకంటే ఎక్కువ ధైర్యం, శక్తి ఉందని అన్నారు. ప్రభుత్వం వారికోసం అంకితభావంతో పని చేస్తోందని తెలిపారు. 'సమాజంలోని పేద, అణగారిన, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం. వీరి అభ్యున్నతి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. ఛత్తీస్‌గఢ్ వెనుకబడిన రాష్ట్రం కాదు. ఇది గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ప్రాంతం. గిరిజన సంస్కృతి అమూల్యమైనది, ప్రాచీనమైనదే అయినా శ్వాశతమైనది. సమానత్వం, సమ్మిళితత్వం అంటే ఏమిటో తెలుసుకోవాలంటే బస్తర్ పండుమ్ చూడాలి' అని ముర్ము అన్నారు.

### అన్నింటికి విద్య పునాది : రాష్ట్రపతి

వ్యక్తిగత, సామాజిక శ్రేయస్సుకు విద్య పునాదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. గిరిజన ప్రాంతాల పిల్లలు మంచి విద్యను పొందేందుకు ఏకలవ్య వంటి పాఠశాలలు ప్రారంభించినట్లు చెప్పారు. బస్తర్‌కు చెందిన గాడ్‌బోలే, ఇతరులు పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారని, నిస్వార్థ సేవ అందించే వారు సమాజాన్ని ముందుకు నడిపిస్తారని గుర్తు చేశారు. బస్తర్‌లో అపారమైన సహజ వనరులు ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఇది భారతమాత గర్వాన్ని పెంచుతుందని అన్నారు.



### 12 విభాగాల్లో పోటీలు

ఈ కార్యక్రమంలో ఛత్తీస్ గఢ్ గవర్నర్ శ్రీ రమేన్ దేకా, సీఎం విష్ణుదేవ్ సాయ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఏడాది బస్తర్ పండుమ్ లో భాగంగా 12 విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నారు. అందులో పాల్గొనేందుకు 54,000 మందికి పైగా నమోదు చేసుకున్నారు.

# చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది- రైతులకు నష్టం లేదు'

మొదటి పేజీ తరువాయి

యువతకు భారీ లాభాలు చేకూరనున్నాయని స్పష్టం చేశారు. అమెరికా ఇప్పటివరకు భారత ఎగుమతులపై విధిస్తున్న 50 శాతం సుంకాలను గణనీయంగా తగ్గించి 18 శాతానికి తీసుకువచ్చిందని గోయల్ వెల్లడించారు. అంతేకాదు, కొన్ని కీలక వస్తువులపై సున్నా శాతం సుంకాలు విధించనున్నట్లు చెప్పారు. దీంతో భారత ఎగుమతిదారులకు ప్రపంచంలోనే అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ మరింతగా తెరుచుకుందని తెలిపారు. "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే ప్రయాణంలో ఇది కీలక దశ. ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫిబ్రవరి 2025లో ప్రారంభమైన చర్చలు ఇప్పుడు ఫలితాన్నిచ్చాయి. భారత ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో అపూర్వ అవకాశాలు లభించనున్నాయి" అని మంత్రి పేర్కొన్నారు.

### మేకిన్ ఇండియాకు మరింత బలం

ఈ ఒప్పందం వల్ల ముఖ్యంగా శ్రమాధారిత రంగాలకు ఎక్కువ లాభం ఉంటుందని గోయల్ చెప్పారు. వస్త్రాలు, దుస్తులు, లెదర్, పాదరక్షలు, బొమ్మలు, రత్నాలు, ఆభరణాలు, ప్లాస్టిక్, రబ్బర్ ఉత్పత్తులు, హోమ్‌డెకర్, యంత్రాల తయారీ రంగాల్లో ఎగుమతులు



గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు. వీటి ద్వారా లక్షలాది ఉద్యోగాలు సృష్టి అవుతాయని, ముఖ్యంగా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జెమ్స్ అండ్ జ్యువెలరీ, జనరిక్ ఫార్మాస్యూటికల్స్, విమాన భాగాలు వంటి కొన్ని ఉత్పత్తులపై అమెరికా సుంకాలను పూర్తిగా రద్దు చేయనున్నట్లు గోయల్ వెల్లడించారు. దీంతో భారత తయారీ రంగం పోటీతత్వం పెరిగి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుందని అన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. భారత రైతుల వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు సున్నా సుంకంతో ఎగుమతి కానున్నాయని, అయితే అమెరికా రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో ఎలాంటి సుంక రాయితీలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే జన్యుమార్పిడి ఆహార ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో అనుమతి ఉండదని చెప్పారు. భారత్ నుంచి మసాలా దినుసులు, టీ, కాఫీ, కొబ్బరి నూనె, జీడిపప్పు, అరటి, మామిడి, అనాస, అవకాడో, పుట్టగొడుగులు, పలు పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులకు కూడా భారీ అవకాశాలు లభించనున్నాయని మంత్రి వివరించారు. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం

"భారత రైతులు, ఎంఎస్ఎంఈలు, కళాకారులు, శిల్పులు ఎవరికీ నష్టం జరగదు. మేము వారి ప్రయోజనాలను పూర్తిగా కాపాడాం. ఈ ఒప్పందం వారికే లాభం చేకూరుస్తుంది" అని గోయల్ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్‌కు చెందిన ఓ హస్తకళాకారుడు ఇప్పుడైనా తమ ఉత్పత్తులకు కొత్త ఆర్డర్లు వస్తాయని ఆనందం వ్యక్తం చేశాడని గోయల్ ఉదాహరణగా చెప్పారు. ఇలాంటి చిన్న వ్యాపారులు, కళాకారులకు ఈ ఒప్పందం ఆశాకిరణంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా, భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి ప్రస్తుత 191 బిలియన్ డాలర్ల నుంచి 500 బిలియన్ డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. దీర్ఘకాలంలో ఇది భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతమిస్తుందని పేర్కొన్నారు.

# మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా

మొదటి పేజీ తరువాయి

"తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."- రేవంత్ రెడ్డి, సీఎం

మోదీని చూసి ఓటేస్తే? : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు. ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు



బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు. కృష్ణానదిలో తేలేవాళ్లు : కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు. ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం : కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు చేస్తారో చేయండని, ఎవరెవరు అడ్డొస్తారో చూద్దామని అన్నారు.

# నన్ను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా 4 వార్డ్ అభ్యర్థి గుంటూజు పావని



**విజేత ములుగు :** ములుగు మున్సిపాలిటీ కేంద్రంలో 4 వార్డ్ లోని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గుంటూజు పావని, నీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచార కార్యక్రమం లో పాల్గొని తనకు నమ్మి టికెట్ ఇచ్చినందుకు మంత్రి సీతక్క ములుగు జిల్లా అధ్యక్షులు పైడా కుల అశోక్ మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా కు ధన్యవాదాలు తెలిపారు ఆమె ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చేస్తున్న పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 4 వార్డు కౌన్సిలర్ గా గుంటూజు పావని చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 200 లోపు విద్యుత్ యూనిట్లు మహిళ ఆడపడుచులకు ఫ్రీ బస్ ఇందిరమ్మ చీరలను పెన్షన్లను అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ములుగు పట్టణ నాలుగో వార్డు ఆడపడుచులకు వివరించుకుంటూ నాలుగో వార్డుల ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యను నేను దగ్గరుండి అభివృద్ధి చేపిస్తా దయచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను నాలుగో వార్డ్ కౌన్సిలర్గా ఎన్నుకోవాలని తన తోటి ఆడపడుచులకు వివరిస్తూ ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకొని నాకు ఒకసారి అవకాశం ఇస్తారని ఆమె ప్రజలను కోరు తున్నారు.

# బ్రాహ్మణపల్లిలో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం సీఎం సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును లబ్ధిదారు ఎరుకల పోచయ్యకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి చిరంజీవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బండారి చిరంజీవి మాట్లాడుతూ, పేదలు, బాధితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా అనేక మంది అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం పొందుతూ జీవనాధారం పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లబ్ధిదారు ఎరుకల పోచయ్య సీఎం సహాయనిధి అందించిన ప్రభుత్వానికి, సహకరించిన పార్టీ నాయకులకు వెంకటేష్ సాయిలు సాయిలు సంగయ్య భూమయ్య మచ్చుందర్ గోపాల్ సునీల్ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# అధికార పార్టీ అండర్ దండలతోని అభివృద్ధి సాధ్యం

## సమస్యల వలయంలోని ఉన్న 8వ వార్డును నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా.

## 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వర్త్య రాందాస్ నాయక్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని, సమస్యల వలయంలో ఉన్న 8వ వార్డులో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వర్త్య రాందాస్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి



గెలిపించండి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 8వ వార్డులో ఉన్న సమస్యలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, మంచినీటి వ్యవస్థ, ఇందిరమ్మ ఇండ్లు, ఒంటరి మహిళ ఫింఛన్లు మొదలైన సమస్యలన్ని పరిష్కరిస్తానని తెలిపారు. గతంలో ఈ వార్డు నుండి మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ గా చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అని వార్డులో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, నన్ను ఈ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే ఇక్కడున్న సమస్యలన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పరిష్కరిస్తాని, అలాగే ఎమ్మెల్యే 8వ వార్డుకు 30 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. కాబట్టి వార్డు ప్రజలందరూ వార్డు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ 11వ తేదీన జరిగే ఎన్నికల పోరులో మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మూడేడ్ల వెంకట్ రెడ్డి, శ్రీశైలం, ఈదులకంటి లక్ష్మిపతి గౌడ్, బొల్ల గణేష్, విప్లవ్, ఎల్లమ్మ, సుమ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళొచ్చేది మనమే...... మంచి చేసేది మనమే.....



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డ్ అభ్యర్థి సబ్బని అరుణ్ పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం చేపడుతున్నారు. వార్డులో నెలకొని ఉన్న సమస్యలను చేపటాల్సిన అభివృద్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అద్వామ అధ్వానమైన రోడ్స్, డ్రైనేజ్, సిసి డ్రైన్స్, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అవకతవకలు, అర్హులైన వారికి ఇవ్వకపోవడం, పెన్షన్స్ రాకపోవడం వంటి అనేక సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. గత 20 సంవత్సరాలుగా వార్డులో ఉంటూ అహర్నిశలు వార్డు అభివృద్ధికి తోడ్పడుతూ పని చేస్తున్నానన్నారు. పక్కన వార్డు నుండి వచ్చి పోటీ చేస్తున్న వారిని నమ్మకుండా వార్డులో ఉంటూ వార్డ్ అభివృద్ధికి తోడ్పడుతున్న వారికే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్యపెడ్తునది అన్నారు. మహిళలకు 2500, ఆసరా ఫించన్ 4000, గ్యాస్ సబ్సిడీ, తులం బంగారం, రైతులకు రైతు భరోసా, రైతులకు రుణమాఫీ చెల్లించాకే ఓట్లు వేస్తామని కాంగ్రెస్ పార్టీ నీ నిలదీయాలని పిలుపునిచ్చారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి స్థలాలలో నివాసముంటున్న వారికి 76 జీవో ద్వారా పట్టాలు అందజేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక 76 జీవోనీ కొనసాగించడం లేదని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబ్బని అరుణ్ కుమార్ ఆరోపించారు. వార్డ్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తమకు ఒక్క అవకాశం ఇస్తే అహర్నిశలు కృషి చేస్తూ వార్డ్ అభివృద్ధి కోసం పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి బిఆర్ఎస్ పార్టీ అన్నారు... బెల్లంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ లో ఉన్న ప్రతి ఒక్క అభ్యర్థినీ గెలిపించి బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని ప్రజలను కోరారు.

# రావణ లంక దొరికింది!

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు






**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలుపుతూ సీతను దాచిపెట్టిన లంక దొరికింది. ఆంజనేయుడు సంజీవినీ పర్వతాన్ని తీసుకువచ్చి లక్ష్మణుణ్ణి కాపాడిన లంక దొరికింది.. రామ రావణ యుద్ధం భీకరంగా జరిగిన లంక దొరికింది. ఇవి ఒట్టి మాటలు కావు..పుక్కిటి పురాణం అంతకంటే కాదు..లక్షల సంవత్సరాల నాటి యథార్థ గాథ..ఒక మహా అసురుని ఉనికిని ఇవాళ్టికీ చాటి చెప్తున్న కథ..ఇంతకాలం మిథ్యగా భావిస్తున్న చరిత్ర. రావణ రహస్య మిది.. ఇదేదో సోది రామాయణ కథ కాదు..రావణ లంక..ఇది ఒక నిజం..నిప్పులాంటి నిజం... వైజ్ఞానికులకు కొత్త సవాలును విసురుతున్న నిజం..భారత దేశ చరిత్రను గొప్ప మలుపును తిప్పనున్న నిజం...ఒక నాడు రావణుని రాజరికం అప్రతిహతంగా సాగిన రాజ్యం...సాక్ష్యాలతో సహా లభించింది. రామ రావణ యుద్ధంలో ఆనాడు రావణుడు చనిపోయి ఉండవచ్చు. కానీ, శ్రీలంకలో కనిపిస్తున్న సాక్ష్యాలలో రావణుడు ఇంకా జీవించే ఉన్నాడు..ఇది నిప్పులాంటి నిజం.. లంక మిథ్య కాదు, లంకేశ్వరుడు రాజ్యమేలిన లంక..ప్రపంచాన్నంతా జయించి తెచ్చిన బంగారంతో నిర్మించిన మహానగరం లంక.. సముద్రం మధ్యలో అందమైన దీవిలో, అపురూపంగా రావణుడు నిర్మించుకున్న నగరం లంక ఇదే..మీరు రాముణ్ణి నమ్మక పోవచ్చు.. రాముడు ఉన్నాడా..లేడా అని హేతువాదులతో వాదాలకూ దిగవచ్చు. కానీ, రావణుడి ఉనికిని మాత్రం ఇవాళ ఎవరూ కాదనలేరు.. రావణుడు ఉన్నాడన్నది వాస్తవం..సాక్షాత్తూ శ్రీలంక సర్కారే రావణుడి ఆనవాళ్లను అధికారికంగా గుర్తించింది. రాజముద్ర వేసింది. రావణుడి ఆనవాళ్ళు శ్రీలంకలో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అశోకవనంతో ఈ గుర్తులు మొదలవుతాయి. అశోక వాటిక అని పిలిచే ఈ వనంలోనే సీతాదేవిని ఆనాడు రావణుడు బంధించి ఉంచాడు..ఈ ప్రదేశంలో ఎవరు ప్రతిష్ఠించారో తెలియని వేల ఏళ్ల నాటి సీతారామచంద్రుల విగ్రహాలు మనకు కనిపిస్తాయి. ఈ ఆలయం పక్కనే సీతాజల పారుతుంది. సీతాదేవి కన్నీటితో ఏర్పడిన నీటి కుండమని ఇక్కడి ప్రజల విశ్వాసం..ఈ నీటి కుండాన్ని ఆనుకుని హనుమంతుని అడుగులూ మనకు కనిపిస్తాయి. అశోక వాటిక సమీపంలోమొక్కల్లో నల్లని మట్టి ఉంది..ఇది మామూలు నల్లరేగడి మట్టో, లేక మరో రకమైన మట్టో కాదు..బాగా కాలిపోయి ఉన్నట్లు కనిపించే మట్టి ఇది..ఈ మట్టి ఇలా ఎందుకు ఉందో ఇప్పటి వరకు ఏ శాస్త్రవేత్తలకూ అంతుపట్టలేదు..అశోక వాటిక చుట్టూ లెక్కలేనన్ని కోతులు ఎప్పుడూ తిరుగుతూ ఉంటాయి. ఈ ప్రదేశంలో ఇక్కడ మాత్రమే కోతులు కనిపిస్తాయి. సీతా జలకు దగ్గరలోనే మరో చిన్న ఏరు పారుతుంటుంది.. అది నిత్యం రావణుడు స్నానం చేసే ఏరు..ఇక్కడ స్నానం చేసి పరమేశ్వరుని అర్చించేవాడు రావణుడు... ప్రతి చారిత్రక ప్రదేశాల్లో కొన్ని ప్రాంతాలను చూపించి స్థల పురాణాలు చెప్పటం సహజమే..లంకలో కనిపిస్తున్న ఆనవాళ్ళు కూడా ఇలాంటివే అనుకుంటే పొరపాటే..ఇవాళ్టి శ్రీలంకలో ఆనాటి తేజోమయ రావణ లంక స్మృతులు చాలా చాలా ఉన్నాయి..త్రేతాయుగాన్ని మనకు కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. రావణ లంక సామాన్యమైంది కాదు..రామాయణం ఉనికిని చాటిచెప్తున్న లంక..రావణ స్నానం చేసే నది నుంచి దూరంగా చూస్తే ఓ పెద్ద పర్వతం కనిపిస్తుంది. ఆ పర్వతాన్ని జాగ్రత్తగా పరికిస్తే అతి పెద్ద హనుమాన్ ఆకృతి నిద్రిస్తున్నట్లుగా గోచరిస్తుంది. ఈ పర్వతాన్ని రాము సోలా అని ఇక్కడి ప్రజలు పిలుస్తారు..ఈ పర్వతం ఒక విచిత్రమైన పర్వతం..రామ రావణ యుద్ధం జరుగుతున్న సమయంలో లక్ష్మణుడు మూర్ఛ పోయినప్పుడు హనుమంతుడు హిమాలయాల నుంచి సంజీవని మొక్కను తీసుకువచ్చిన పర్వతం ముక్క ఇది.. ఇది సంజీవని తీసుకువచ్చిన పర్వతమేననటానికి రుజువేమిటి? ఏదో టూరిజం డెవలప్ చేసుకోవటానికి లంక సర్కారు ఏదో ఒక కొండను చూపించి ఇదే సంజీవని అంటే నమ్మేదెలా? శ్రీలంక సర్కారు ఏమైనా చెప్పవచ్చు. కానీ, ఇది ఆంజనేయుడు సంజీవని తీసుకువచ్చిన సుమేరు పర్వతమనటానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇలాంటి పర్వత భాగం శ్రీలంకలో మరెక్కడా కనిపించదు.. మనకు ఇది మామూలు కొండ..కానీ, శ్రీలంక ప్రజలకు ఇది హాస్పిటల్...ఈ పర్వతంలో దొరికే మొక్కలన్నీ ఔషధ మొక్కలే కావటం ఇది సుమేరువే అనటానికి బలమైన సాక్ష్యం.. దీనికి దగ్గరలో ఉన్న ప్రజలు ఏ జబ్బు వచ్చినా డాక్టర్ల దగ్గరకు వెళ్లరు..ఈ పర్వతం దగ్గరకు వచ్చి ఇక్కడి మొక్కలతోనే వైద్యం చేయించు కుంటారు..నికోల్ పారమల్ ఫార్మాస్యూటికల్స..ఇతర దేశీయ, అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ ప్రాంతానికి వచ్చి ఔషధ మొక్కలను పరిశోధించాయి. విచిత్రమేమంటే ఈ ఔషధ మొక్కలు పెరగాలంటే ప్రత్యేకమైన మట్టి కావలసి ఉంటుంది..ఈ కొండపై మనకు కనిపించే మట్టి హిమాలయాల్లో మాత్రమే కామన్‌గా కనిపిస్తుంది... రావణుడు దశకంఠుడు.. అంటే పది తలలు ఉన్నవాడు..అంటే శారీరకంగా కాదు..అతనిలో పది రకాల వ్యక్తిత్వాలు ఉన్నాయని అర్థం. అతని మేధస్సు పది రకాలుగా, అనేక రంగాల్లో విస్తరించిందని అర్థం. ఇందుకు సాక్ష్యం మనకు లంకలో స్పష్టంగా కనిపిస్తుంది. అతను పండితుడో, సీతను అపహరించుకు వచ్చిన రాక్షసుడు మాత్రమే కాదు.. రావణుడు గొప్ప శాస్త్రవేత్త కూడా.. మీకు పుష్పక విమానం గుర్తుందా? అందులోనే సీతాదేవిని రావణుడు అపహరించుకు వెళ్లాడు... రావణ సంహారం తరువాత రాముడు అందులోనే అయోధ్యకు తిరిగి వచ్చాడు. ఆ కాలంలో విమానాలు ఉన్నాయా? అంటే ఉన్నాయని లంక చెప్తోంది.. చూపిస్తోంది..రావణుడు తన లంకా పట్టణంలో నిర్మించిన అయిదు విమానాశ్రయాలను శ్రీలంక సర్కారు గుర్తించింది.. అంతే కాదు..ఒక విమానాల మరమ్మతు కేంద్రాన్ని కూడా గుర్తించింది..వీటన్నింటినీ హనుమంతుడు లంకాదహన సమయంలో కాల్చివేశాడు.. శ్రీలంక పరిశోధనల్లో గరుడ పక్షి ఆకారంలోని ఓ బొమ్మ దొరకింది. ఈ ఆకారాన్ని జాగ్రత్తగా పరిశోధించారు... గరుడపక్షి ఆకృతిలో ఉన్న ఈ బొమ్మ మామూలు విగ్రహం కాదు..దీనికి ఉన్న రెక్కలు సాధారణ గరుడ పక్షికి ఉండే స్థాయి కంటే కొద్దిగా ఎత్తులో ఉన్నాయి. దీనిపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నారు.. వాస్తవానికి ఇది ఓ లోహ యంత్రం. వేల ఏళ్ల నాటిది..అని తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. ఆనాడు ఇది ఎలా ఎగిరిందీ అన్నదానిపై లంక ప్రభుత్వం ఇంకా పరిశోధిస్తూనే ఉంది.. ఇక విమానాశ్రయం దగ్గరకు వస్తే..శ్రీలంక రాజధాని కొలంబో నుంచి దాదాపు తొమ్మిది గంటల పాటు ప్రయాణం చేస్తే ఓ పెద్ద పర్వత ప్రాంతం వస్తుంది. ఇక్కడ దాదాపు ఎనిమిది వేల అడుగుల ఎత్తున సుమారు ఎనిమిది కిలోమీటర్ల విస్తీర్ణంలో మైదాన ప్రాంతం ఉంది..అంత ఎత్తున ఇంత విస్తీర్ణంలో మైదానం ఉండటం, ఈ మైదానానికి నాలుగు వైపులా కొండలు ఉండటం విశేషం. ఈ మైదానం మానవ నిర్మితమైనదేనని స్పష్టంగా కనిపిస్తోంది. దీన్నే రావణుడు తన విమానాశ్రయంగా వినియోగించాడని శ్రీలంక పరిశోధన బృందం నిర్ధారించింది. మరో విశేషమేమంటే ఈ మైదానం అంతటా కాలిపోయిన గుర్తులు ఉన్నాయి. ఇక్కడి మట్టి కాలి నల్లగా మాడి పోయింది.. ఇక్కడి రాళ్ళ?ల కాలి కనిపిస్తున్నాయి. ఎనిమిది వేల అడుగుల ఎత్తులో తక్కువ వాతావరణం ఉన్న ఈ ప్రాంతంలో ఇంకా వేడి వాతావరణం ఉండటం విశేషం..లంకాదహనం చేసినప్పుడు హనుమంతుడు ముందుగా రావణుడి రవాణా వ్యవస్థను, సాంకేతిక వ్యవస్థలనే దహనం చేశాడు.. అందుకు సాక్ష్యం ఈ విమానాశ్రయం. రావణుడికి సంబంధించిన వివరాలు ముఖ్యంగా వాల్మీకి రామాయణంలో, ఆ తరువాత తులసీదాస్ రామచరిత మానస్‌లో మనకు ముఖ్యంగా కనిపిస్తాయి.. లంకలో అడుగడుగునా రామాయణ కాలం నాటి గుర్తులు లభిస్తున్నాయి.. తులసీదాస్ రాసిన రామచరితమానస్ ఒరిజినల్ ప్రతి ఒకటి చిత్రకూటంలో భద్రంగా ఉంది. అయితే ఆయన స్వయంగా రాసిన వాటిలో ఒకే ఒక అధ్యాయం ప్రపంచానికి మిగిలి ఉంది. చేత్తో తయారు చేసిన కాగితంపై రాసిన ఈ రామాయణంలో మిగిలి ఉన్న అధ్యాయం 117 పేజీల్లో ఉంది. ఒక్కో పేజీకి 7లైన్లు రాసి ఉంది.. కెలీనియా..రావణుడి తమ్ముడు విభీషణుడి రాజభవనం ఉన్న ప్రాంతం.. ప్రస్తుతం బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న శ్రీలంకలో కెలీనియా చాలా ముఖ్యమైన ప్రదేశం. బుద్ధ భగవానుడు ఈ ప్రాంతానికి వచ్చినట్లు చరిత్ర చెప్తోంది. ప్రపంచంలోని బౌద్ధులు శ్రీలంకకు వస్తే కెలీనియా చూడకుండా వెళ్లరు..ఆ పక్కనే విభీషణుడి భవనాన్నీ సందర్శిస్తారు.. ఇంతెందుకు లంక సార్లమెంటులో విభీషణుడి ఫోటో కనిపిస్తుంది... ఆ తరువాత నరోలియా.. ఇక్కడే అశోక్ వాటిక ఉంది. దీనికి సమీపంలోనే సీతాదేవి అగ్ని ప్రవేశం చేసింది. అయితే ఇక్కడ విచిత్రం ఉంది. ఇక్కడ అటవీ ప్రాంతంలో కొన్ని చిత్రమైన గోళీలు దొరుకుతాయి. ఈ గోళీలను సీతా గోళీలంటారు..ఇవి అలోపతి మాత్రల్లాంటివి..ఈ గోళీలను దొరకడమే భాగ్యంగా ప్రజలు భావిస్తారు. వీటిని తలకు రాసుకోవటం, కడుపుకు రాసుకోవటం, వాటిని పొడిని చేసి కొద్దిగా తీసుకోవటం వంటివి చేస్తారు..ఈ గోళీలను శ్రీలంక ప్రభుత్వం జపాన్‌కు పంపించి పరీక్ష చేయించింది. ఇందులో వైద్య లక్షణాలు ఉన్నట్లు దాదాపు పదివేల సంవత్సరాలకు పూర్వ కాలం నాటివేనని నిర్ధారణ అయింది. రావణుడికి సంబంధించి ఇప్పటి వరకు లభించిన ఆధారాలన్నీ ఒక ఎత్తైతే,అసుర రాజు అస్తిత్వానికి సంబంధించిన అత్యంత కీలక సాక్ష్యం మరొకటి ఉంది. అది రావణ గుహ...లంకలో రామరావణ యుద్ధం భీకరంగా జరిగింది. రామబాణంతో రావణుడిని శ్రీరామ చంద్రుడు హతమార్చాడు..రావణుడు మరణించిన తరువాత ఏం జరిగింది? వాల్మీకి రామాయణంలో కానీ, రామ చరితమానస్‌లో కానీ, రావణుడు చనిపోయిన తరువాత ఏం జరిగిందో ప్రస్తావన లేదు..రావణుడి అంత్యక్రియలు జరిగాయో లేదో తెలియదు..కానీ, ఇప్పుడు రావణుడికి సంబంధించిన అత్యంత గొప్ప రహస్యం వెలుగులోకి వచ్చింది. అదే రావణ గుహ.. శ్రీలంకలోని కెలీనియాకు కొద్ది దూరంలోఎత్తైన ప్రదేశంలో ఒక పెద్ద గుహ ఉంది..ఈ గుహలోకి ప్రవేశించటం చాలా కష్టమైన పని..దాదాపు ఇరవై ఏళ్ల క్రితం పశు వులు కాసుకునే ఒక కాపరి ఈ గుహలోకి అనుకోకుండా వెళ్లాడు..ఈ గుహలో ఒక పెద్ద శవపేటిక ఉంది..ఈ పేటికలో ఒక శవం ఉందని, దాన్ని చూడగానే భయంతో వెనక్కి వచ్చేసినట్లు అతను చెప్పాడు..అది రావణుడి భౌతిక శరీరమని చెప్తున్నారు..ఈ శవపేటిక దాదాపు పదిహేడు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పుతో ఉంది. ఈ శవపేటిక చుట్టూ రకరకాల రసాయన లేపనాలు రాసి ఉన్నాయి.. రావణుడు చనిపోయిన తరువాత ఆయన భౌతిక దేహాన్ని నాగజాతి ప్రజలు తీసుకెళ్లి ఈ శవపేటికలో భద్రపరిచారట. శ్రీలంక ప్రభుత్వం ఒక ప్రత్యేక బృందాన్ని పంపించి ఈ శవపేటికను తెరిచేందుకు పలుమార్లు ప్రయత్నించింది. ప్రయత్నించిన ప్రతిసారీ ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూనే ఉంది. ఒకసారి చిరుతపులులు, మరోసారి పెద్ద పాములు అడ్డం వచ్చాయి. హెలికాప్టర్‌లో వెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు సరిగ్గా గుహ దగ్గరకు వచ్చేసరికి వాతావరణం హఠాత్తుగా మారిపోయి తప్పనిసరిగా వెనక్కి మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది... ఈ గుహలో అతని అనుచరులు కాపలా ఉన్నారని, లక్ష్మణుడి మాదిరిగా సంజీవని తో తమ రాజు పునర్జీవుతుడవుతాడని నమ్ముతున్నారు.. రావణుడి ఉనికికి సంబంధించిన చాలా ముఖ్యమైన సాక్ష్యం ఇది. ఈ పేటిక రహస్యాన్ని ఛేదించగలిగితే చరిత్రలో అనేక కొత్త కోణాలు వెలికి వస్తాయి. చూద్దాం ఏం జరుగుతుందో..కాలమే సమాధానం: రావణుడు..రామాయణం.. భారతీయ సంస్కృతి, నాగరికతలతో గాఢంగా పెనవేసుకుని పోయిన అంశాలు..శ్రీలంకలో రావణుడి ఆనవాళ్లు అనేకం మనకు కనిపిస్తాయి. అడుగడుగునా కనిపించే అక్కడి నిర్మాణాలు, కట్టడాల శిథిలాల్లో ఏడువేల సంవత్సరాల క్రితమే అత్యంత వైభవంగా భారత ఉపఖండంలో విలసిల్లిన నాగరికత స్పష్టంగా కనిపిస్తుంది..అంతే కాదు.. రామాయణం గురించి మనకు అందుబాటుకు ఇంతకాలం రాని అనేక అంశాలు మనకు లంకలో కొత్తగా కనిపిస్తాయి... లంకలో రావణ రహస్యం గురించి మరి కొన్ని అంశాలను మనం తెలుసుకుందాం.. మనలో ప్రత్యేకించి ఈ తరంలో వాల్మీకి స్వయంగా రాసిన అసలైన రామాయణాన్ని చదివిన వాళ్లు వేళ్లపైన లెక్కించదగిన వాళ్లే ఉంటారు..ఈ తరానికి తెలిసిందల్లా, ఎక్కువగా సినిమాల్లో చూసిన రామాయణ కథే...ఈ దేశంలో ఎన్ని రామాయణాలు వెలుగులోకి వచ్చాయో చెప్పలేం..వాల్మీకి రాసింది ఒక రామాయణం..వేర్వేరు భాషల్లో వేర్వేరు సమయాల్లో వచ్చిన రామాయణాల్లో కొత్త కొత్త ఉపకథలు పుట్టుకొచ్చాయి..ఇప్పుడు లంకలో మనకు చూపిస్తున్న ఆనవాళ్లలో మరో సరికొత్త రామాయణం ఆవిష్కారం అవుతోంది.. రావణుడు సీతాదేవిని పంచవటి నుంచి అపహరించుకుని వెళ్లి ఎక్కడ దాచాడు? అని అడిగితే టక్కున వచ్చే జవాబు అశోక వనం..కానీ లంక అదే శ్రీలంకలో సీన్ వేరేలా ఉంది.. సీతాదేవిని పరిస్థితులను బట్టి, ముందు జాగ్రత్త చర్యగా వేర్వేరు ప్రదేశాలకు రావణుడు తరలించాడట..పంచవటిలో, పర్ణశాలలో ఉన్న సీతాదేవిని తన పుష్పకంలో లంకకు తీసుకువచ్చిన రావణుడు వెరగన్ తోటలోని తన ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యాడు..పక్కనే ఉన్న తన భార్య మండోదరి దేవి భవనానికి సీతమ్మను తీసుకువెళ్లాడు. లంకాపురంలో అతిగొప్ప ప్యాలెస్ మండోదరికి ఉండేదిట..చుట్టూ జలపాతాలు.. పూల తోటలు. అక్కడ సీత ఉన్నది కొన్ని రోజులే. ఆ తరువాత అశోకవాటికకు తరలించాడు.. మండోదరి భవనానికి చాలా దూరంలో అశోక వాటిక ఉంది. అక్కడికి విమానంలోనే సీతను రావణుడు తీసుకువెళ్లాడు.. ఆకాశమార్గంలో లంకానగర సౌందర్యాన్ని అద్భుతంగా ఏరియల్ వ్యూ ద్వారా సీతాదేవికి వర్ణిస్తూ చూపించాడట రావణుడు.. అశోక వాటికకు సమీపంలోనే సీతా పకన్ అనే చిన్న ప్రాంతం ఉంది.. చుట్టూ కమ్ముకుని ఉన్న దట్టమైన అడవి.. నిటారుగా నిలుచుని వున్న వృక్షాల మధ్య 200 గజాల మేరకు ఉన్న చిన్న స్థలం.. అంత అడవిలో ఇక్కడ చిన్న మొక్క కూడా మొలవదు.. గతంలో ఇక్కడ నీళ్లు ఉండేవట..సీతాదేవి లంకనుంచి అయోధ్యకు వెళ్లిన తరువాత ఇది పూర్తిగా డ్రై అయిపోయింది.. అప్పటి నుంచి ఇలాగే ఉంది.. ఇస్త్రిపుర.. అంటే ఏరియా ఆఫ్ వుమెన్ అని అర్థం. హనుమంతుడు లంకకు వచ్చి చేయాల్సిన బీభత్సం అంతా చేసేశాక, ముందు జాగ్రత్త చర్యగా రావణుడు సీతాదేవిని అశోకవాటిక నుంచి ఇస్త్రిపురకు తరలించాడట. ఇక్కడి నుంచి కూడా రావణ గోడా అనే ప్రాంతానికి సీతను షిఫ్ట్ చేసినట్లు చెప్తారు..అది ఇస్త్రిపురకు మరోవైపున ఉంది... ఈ ప్రాంతాన్ని దిశ్రుంపోలా అంటారు ఇప్పుడు ఇక్కడ బుద్ధుడి ఆలయం ఉంది.. దీంతో పాటే అతి ముఖ్యమైన ప్రాంతం ఇది..రావణ సంహారం తరువాత సీతాదేవి అగ్ని ప్రవేశం చేసిన ప్రదేశం ఇదే... ఇక్కడ బౌద్ధ మతాచార్యులు ఓ స్తూపాన్ని కూడా నిర్మించారు.. లంకలో సీతాదేవికి సంబంధించిన చాలా ఆనవాళ్లను మనం చూడవచ్చు. అదే సమయంలో రామాయణంలో రావణుడి సంబంధించినంత వరకు మిగతా కేరెక్టర్లు కొన్ని ఉన్నాయి..వాళ్లకు సంబంధించిన స్మృతులు కూడా ఇప్పటికీ మనకు లంకలో కనిపిస్తాయి.. లంకలోని కెలీనియాలో రావణ సోదరుడు విభీషణుడికి పట్టాభిషేకం జరిగినట్లు గతంలోనే చెప్పుకున్నాం..ఇక్కడ విభీషణుడికి ఓ ఆలయం కూడా ఉంది..లంక పార్లమెంటులో కూడా విభీషణుడి చిత్రపటం మనకు కనిపిస్తుంది..అంతే తప్ప అంత గొప్ప నాగరికతను ప్రపంచానికి అందించిన రావణుడికి మాత్రం ఎక్కడా ఆలయం లేదు.. రావణుడి కొడుకు ఇంద్రజిత్.. ఇతను కూడా శివుడికి మహా భక్తుడు..ఈతడు శివుని పూజించిన ఆలయం, అందులో శివలింగం ఇవాళ్టికీ పూజలందుకుంటున్నాయి. రావణుడి తల్లి కేకసి..ఈమె భవనం సముద్రానికి సమీపంలో ఉండేది..ఆమె నిత్యం ఉదయం ఇసుకతో శివలింగాన్ని తయారుచేసి దానికి పూజ చేసి వచ్చేది.. శ్రీలంకలోని తిరుక్కోవిల్‌లో ఆమె తల్లి భవంతి ఉండేది.. ఇప్పుడా ప్రాంతంలో దేవాలయం ఉంది..ఇక్కడో విచిత్రం ఉంది..తన తల్లి మరణించిన తరువాత ఆమె అంత్యక్రియలు జరిపిన తరువాత స్నానాలకు మంచినీరు కరవైందట.. అప్పుడు రావణుడు తన త్రిశూలంతో ఏడుసార్లు నేలను గట్టిగా కొట్టాడట..దీంతో ఏడు ప్రాంతాలలోని నీటిధార ఉబికి వచ్చింది. సముద్రానికి దగ్గరలో మంచినీటి బావులు ఇవి. ఈ ఏడింటిలో నీటి ఉష్ణోగ్రతలు ఏడు రకాలుగా ఉండటం ఇక్కడి విచిత్రం.. తోటపాలకొండలో రావణుడి అతి పెద్ద గోశాల ఉంది.. లంకారాజ్యానికంతటికీ అదే ఏకైక డైరీఫారమ్..శ్రీలంకలోనే కలుతర అన్న ప్రాంతంలో రావణుడికి మరో కోట ఉండేది..ఈ కోట ఇప్పుడు సముద్ర గర్భంలో కలిసిపోయిందని చెప్తారు.. దీనికోసం లంక సర్కారు పరిశోధిస్తోంది..ఇప్పుడు ఈ ప్రాంతంలో లైట్ హౌస్ కనిపిస్తుంది. ఇక్కడ హనుమంతుడి గురించి కొంత చెప్పుకోవాలి.. లంకాదహనం చేశాక ఓ ప్రాంతంలో కాసేపు రెస్ట్ తీసుకున్నాడు.. దాన్ని ఇప్పుడు రామ్ బోడా అంటారు..అక్కడ చిన్మయ మిషన్ వాళ్లు అతి పెద్ద ఆలయ నిర్మాణం చేశారు.. రామాయణంలో మనకు తెలిసిన రావణుడు వేరు..లంకలో కనిపిస్తున్న రావణుడు వేరు..ఆయన సీతను ఎత్తుకుపోయిన సంగతే చాలామందికి తెలుసు. ఆయన పండితుడన్న సంగతి కొందరికి తెలుసు.. కానీ, రావణుడిలో మనకు అంత చిక్కని అనేక కోణాలు ఉన్నాయి..

**రావణుడు ఆర్కిటెక్ట్**
**రావణుడు ఏరోనాటికల్ ఇంజనీర్**
**రావణుడు డాక్టర్.**
**రావణుడు వార్‌ఫేర్ టెక్నాలజిస్ట్**
**రావణుడు నిత్య పరిశోధకుడు**
**రావణుడు గొప్ప సంగీతవేత్త**

ఇలా చెప్పుకుంటూ పోతే రావణుడిలో అనేక కోణాలు బయటపడతాయి. తన భార్య మండోదరితో సరదాగా ఆడుకోవటానికి చెస్‌ను కనుక్కొన్నాడట. ఆమెతో కలిసి వీణ అద్భుతంగా వాయించేవాడట రావణబ్రహ్మ. రావణుడికి సంబంధించి అయిదు విమానాశ్రయాలను లంక సర్కారు కనుక్కొందని చెప్పుకున్నాం..గుర్లపోతలో విమాన మరమ్మతు కర్మాగారం ఉంది..వాల్మీకి రామాయణంలోనూ ఈ గుర్లపోత ప్రస్తావన ఉంది. రావణుడి విమానం పెద్ద నెమలి ఆకారంలో ఉండేదిట.. దీనికి సింహళభాషలో గుర్లపోత అంటారు..అంటే పక్షి వాహనం అని అర్థం. విమానాన్ని సింహళ భాషలో దండు మోనరా అంటారు.. అంటే ఎగిరే నెమలి అని అర్థం.. రావణ లంకానగరం అపూర్వమైంది..అపూర్వ నిర్మాణాన్ని కలిగి ఉన్నది.. లంకానగరం శత యోజన విస్తీర్ణంలో నిర్మించారని రామాయణం చెప్తోంది.. ఏడు ప్రాకారాలు, ఎనిమిది ద్వారాలు..మూడు కందకాలతో అత్యంత సురక్షితంగా లంకా నగరాన్ని నిర్మించాడట రావణుడు.. ఆనాటి లంకలో నాలుగు లక్షల వీధులు ఉండేవిట.. లంకలో చాలా ప్రాంతాల్లో అనేక గుహలు, సొరంగాలు కనిపిస్తాయి. ఇవన్నీ రావణ కాలం నాటివే. రావణుడి ఆర్కిటెక్చరల్ ప్రతిభకు ఇవి నిదర్శనంగా నిలుస్తాయి. ఈ సొరంగాలు లంకలోని అన్ని పట్టణాలకు ఒకదానితో మరొకటి లింక్ కలిపే నెట్‌వర్క్ వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఈ సొరంగాలు తొందరగా ఒకచోటి నుంచి మరోచోటికి తరలివెళ్లేందుకు సరైన రవాణా వ్యవస్థను కలిగి ఉన్నాయి. ఈ సొరంగాలు సహజంగా ఏర్పడినవి కావు.. ప్రతి సొరంగం మానవ నిర్మితమేనని స్పష్టంగా తెలుస్తుంది.. రావణ గుహకే దాదాపు ఏడు వందల దాకా కిటికీలు ఉన్నాయి, ఎంత గొప్ప నగర నిర్మాణం.. ఎంత సాంకేతిక పరిజ్ఞానం.. ఎంత గొప్ప నాగరికత.. భారత దక్షిణా పథాన కనీవినీ ఎరుగని సాంస్కృతిక వైభవం విలసిల్లిన లంకానగరం ఎంత దారుణంగా ధ్వంసమైంది? తన ప్రజలకు ఎలాంటి కష్టం లేకుండా చేసిన సార్వభౌముడు ఎలా పతనమయ్యాడు. పద్నాలుగేళ్ల వనవాసానికి అయోధ్య నుంచి బయలు దేరిన రామచంద్రుడు చిత్రకూటం మీదుగా పంచవటికి వెళ్లాడు..అప్పటికి దండకారణ్యం దాకా రావణుడి ఆధిపత్యం కొనసాగినట్లు తెలుస్తుంది.. దండకారణ్యంలో రావణుడి గవర్నర్ ఖరుడు పరిపాలన సాగించాడు.. రాముడు ఖరదూషణులను ఇక్కడే చంపాడు.. పంచవటి నుంచి కిష్కింధకు వెళ్లిన రాముడు అక్కడ వానర సైన్యాన్ని కలుసుకున్నాడు.. ఆ సైన్యం తోనే శ్రీలంకకు చేరుకున్నాడు.. భారతీయ నిర్మాణ రంగంలోనే అపురూపమైన సేతువును రాముడు రామేశ్వరం మీదుగా లంకలోని తలైమన్నార్ దాకా నిర్మించాడు. నీటిపై తేలే రాళ్లతో వానర సైన్యంలోని నీలుడి పర్యవేక్షణలో ఈ సేతు నిర్మాణం సాగింది..ఇదేం విచిత్రం కాదు..నీటిపై తేలే ఇటుకలను ఇప్పుడు వరంగల్‌లోని రామప్ప దేవాలయ గోపురంలోనూ మనం చూడవచ్చు.. లైట్‌వెయిట్ స్టోన్స్, నీరు, ఇసుక.. పునాదులపై నిర్మాణాలు భారతీయులకే సాధ్యమైన విద్యలు.. రామ సేతువు ఇవాళ్టికీ సుమారు 30 కిలోమీటర్ల మేర మనకు కనిపిస్తుంది.. శ్రీలంక సరిహద్దులకు చేరుకున్నాక రాముడు తన సైన్యంతో నీలవరై పుత్తూర్ దగ్గర మొదట ఆగాడట.. అక్కడ రాముడు తన సైన్యం కోసం సృష్టించిన నీటి జల ఇప్పటికీ కనిపిస్తుంది.. నీలవరై పుత్తూర్ దగ్గర నుంచి లగ్గల అన్న ప్రాంతానికి రాముడి సైన్యం తరలింది.. లగ్గల అంటే టార్గెట్ రాక్ అని అర్థం..ఈ పర్వత పై భాగం నుంచి రావణ సైన్యం రాముడి గురించిన సమాచారాన్ని అందించింది.. ఈ ప్రాంతం భౌగోళికంగా ఉత్తర లంకలో అత్యంత ఎత్తయిన ప్రాంతంలో ఉంటుంది. ఈ ప్రాంతానికి ఈశాన్య భాగంలో తిరుకోణేశ్వరం ఉంది..అటు వాయవ్య దిశలో తలైమన్నార్ ఉంటుంది.. రామసేతువు లంకకు కలిపింది ఇక్కడే.. ఈ తిరుకోణేశ్వరంలోనే రావణుడు తపస్సు అదేనండీ ఇవాళ మనం అనే మెడిటేషన్ చేసేవాడు.. ఈ యుద్ధ భూమిలోనే భీకరంగా రామరావణుల పోరాటం జరిగింది. రామబాణానికి దశకంఠుడు నేలకొరిగాడు.. రాక్షస సంహారం జరిగింది. సుందరలంక స్మశానంగా మారిపోయింది.. రాముడు వనవాసానికి వెళ్లేనాటికా ఆయన వయసు 25 సంవత్సరాలు.. రావణున్ని హతమార్చేప్పటికి రాముడు 39 ఏళ్ల వాడు.. రావణ సంహారంతో రామాయణం ముగియలేదు.. యుద్ధం తరువాత రాముడు సీతాలక్ష్మణ సమేతంగా బయలు దేరినప్పుడూ లంకలోని కొన్ని ప్రాంతాలలో ఆగాడు.. సేద తీరాడు.. పరమేశ్వరుని కొలిచాడు.. రావణ వధ తరువాత సీతారామలక్ష్మణులు పుష్పకంలో అయోధ్యకు బయలు దేరుతూ వందారుమూలై అన్న ప్రాంతంలో కాసేపు ఆగారు.. వందారుమూలైలో ఉన్నప్పుడు రాముడికి అనుమానం కలిగింది.. రావణుడు బ్రాహ్మణుడు.. అతణ్ణి చంపినందుకు తనకు బ్రహ్మహత్యాదోషం చుట్టుకుంటుంది కదా అన్న సందేహంతో దీనికి పరిష్కారం చెప్పమంటూ పరమేశ్వరుని కోరాడు.. అప్పుడు శివుడు నాలుగు ప్రాంతాలలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజించమని రాముడికి సూచించాడట.. దీంతో రాముడు లంకలో మానావారి అన్న ప్రాంతంలో తొలి శివలింగాన్ని ప్రతిష్ఠించాడు.. దీన్ని రామలింగ శివుడని కొలుస్తారు.. ఆ తరువాత తిరుకోణేశ్వరంలో, అక్కడి నుంచి తిరుకేదారేశ్వరంలో మరో రెండు శివలింగాలను ప్రతిష్ఠించాడు...చివరగా భారత భూభాగంలో ఇప్పుడున్న రామేశ్వరంలో మరో శివలింగాన్ని ప్రతిష్ఠించాడు.. పుష్పకంపై తిరిగి వెళ్తూ, రాముడు రామసేతువును పాక్షికంగా ధ్వంసం చేసి వెళ్లాడని కూడా కథనం చెప్తారు..మొత్తం మీద రావణ లంక భారతీయ నాగరికతలోని అనేక కొత్త కోణాలను వెలికి తీస్తున్నది.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# పేదోడిపై పెద్దోడి పోరాటం..

ములుగు మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తికర పరిస్థితి.

9వ వార్డులో బిఆర్ఎస్ ప్రచార హోరు

ములుగు పట్టణ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో బారాస పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

శీలం రామ శైలజ మధు ఒక ఉద్యమకారుడు

బారాస జెండాను మోసిన ఒక

ఉద్యమకారుడికి దక్కిన గౌరవంగా భావించాలి





**విజేత,ములుగు ప్రతినిధి :** ములుగు పట్టణంలోని 9వ వార్డులో నివాసం ఉంటున్న శీలం రామ శైలజ మధు.. ఒక ఉద్యమకారుడు. నిరుపేద కుటుంబం.చిన్న ఇల్లు. మంచి మనిషి..విద్యావంతులు. అందరికీ సుపరిచితులు. ఇంటి ముందు బారాస జెండా కట్టుకొని ఉన్న ఇతను అధికారం ఉన్నా లేకున్నా పార్టీని విడలేదు.. జెండా మార్చలేదు.. మొదటినుంచి పార్టీని నమ్ముకున్న వ్యక్తి.. పార్టీ కోసం పని చేస్తున్నాడు. ఆయన కష్టాన్ని గుర్తించి వారి ధైర్యాన్ని మెచ్చుకొని పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఫాం ఇచ్చింది గత ఎంపీటీసీ ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లతో ఓటమి చెందిన ఇంకా బాధపడ్డా ఈసారి పార్టీ టికెట్ ఇచ్చి బరిలో నిలిపింది. అని తొమ్మిదవ వార్డులో ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్న రామ శైలజ మధు ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ మాకు దైవ సమానులైనటువంటి తొమ్మిదో వార్డ్ ఓటర్ మహాశయులారా ఒక్కసారి ఆలోచించండి.. గతంలో పోటీ చేసిన వారే పార్టీ మారి వేరే గుర్తుతో మళ్ళీ పోటీ చేస్తున్నారు దానికి అర్థం వారికి పదవి కాంక్ష తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టవు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి బారాసా పార్టీ పక్షాన నిలబడి నిస్వార్ధమైన సేవ చేసే మాకు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి అని వేడుకుంటున్నామని అన్నారు. ములుగు పట్టణ అభివృద్ధి మరియు తొమ్మిదవ వార్డు అభివృద్ధి బారాస పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.

# పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్

ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి

ప్రధాన కార్యదర్శిగా గుడి కందుల రాజశేఖర్

ట్రెజరరీగా గాడుదుల దిలీప్ కుమార్.

గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు..



**విజేత ,పినపాక :** సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 65/ 22 నూతన కమిటీని 16 మంది సభ్యులతో శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి, ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్ , కోశాధికారిగా గాడుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సంస్కృతిక క్రీడా విభాగం బోడ లక్ష్మణరావు, సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్ మరియు నాగేష్ కొంపెల్లి, సభ్యులుగా , గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు,తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అందం యాకన్న ల తో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా న్యాయ సలహాదారులుగా ప్రముఖ న్యాయవాది కర్నే రవి, బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు, పాల్గొన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయులందరికీ న్యాయం చేకూరి విధంగా కృషిచేస్తానని , పినపాక పాత్రికేయులందరికీ, శాసనసభ్యులు పాయం యంవెంకటేశ్వర్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. మండలంలో ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యను అధికారులకు చేర వేయడంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ముందుంటుందని తెలిపారు.

# పాదయాత్రతో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్న నిరంజనుడు

నిరంజనుడికి జననీరాజనంతో

కార్యకర్తల్లో ఉత్సాహం

అభ్యర్థులకు గెలుపుపై విశ్వాసం పెరిగిన జోష్.

నిరంజనుడి పాదయాత్రతో గులాభిమయమైన వార్డులు.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి :** పట్టుదల, కఠోరశ్రమ,చిత్తశుద్ధితో చేస్తున్న పాదయాత్ర కార్యకర్తలలో ఆత్మస్థైర్యం, ఉత్సాహం, అభ్యర్థులలో గెలుపుపై విశ్వాసం పెంచాయి. బి.ఆర్.ఎస్ పార్టీ 33, 14, 15, 16వార్డుల అభ్యర్థులు ఉంగ్లం. అలేఖ్య, పవిత్ర, సుజాత, అయేషా తరపున నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం ప్రజల నుండి అనూహ్య స్పందన,అపూర్వ స్వాగతం లభించింది అని ప్రజలు నిరంజన్ రెడ్డికి ఎదురేగి తమ వార్డులలో మీ హయంలోనే అభివృద్ధి జరిగిందని కె.సి.ఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు అందాయి అని తప్పక కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎంతో కష్టపడి జిల్లాను సాధించి తెస్తే జిల్లా రద్దు చేస్తాం అంటున్నారు ఇది న్యాయంగా ఉందా అని ప్రజలను ప్రశ్నించారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తమ తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ మమల్ని మోసం చెందిన చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉంటామని తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, భాను ప్రకాష్ రావు, గంధం.బాలపీరు,వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, హేమంత్ ముదిరాజ్, సయ్యద్.జమీల్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, గాలి గల్ల క్రాంతి కుమార్,



సుధాకర్, నాగన్న, కర్ణాకర్, రాములు, తదితరులు ఉన్నారు.

## ప్రాణాపాయంలో ఉన్న గద్దను రక్షించిన బేగంపేట ట్రాఫిక్ పోలీసులు




**విజేత, హైదరాబాద్ బ్యూరో:** బేగంపేట పరిధిలో చెట్టు కొమ్మలకు ఉన్న నిషేధిత మాంజాలో చిక్కుకుని ప్రాణాపాయంలో ఉన్న గద్దను ట్రాఫిక్ పోలీసులు సురక్షితంగా రక్షించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటనను గమనించిన అదనపు డీసీపీ లక్ష్మి, ఏసీపీ శంకర్ రాజు సిబ్బంది సహాయంతో వెంటనే చర్యలు చేపట్టి గద్దను మాంజా నుంచి విడిపించారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రాజు మాట్లాడుతూ, పక్షులు మరియు ఇతర ప్రాణాలకు తీవ్ర హాని కలిగించే నిషేధిత మాంజాను ఎవరూ వినియోగించవద్దని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## జవహర్ నగర్ సంతోష్ నగర్ రోడ్లపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

డ్రైనేజీ పొంగిపొర్లడంతో అధ్వానంగా మారిన రోడ్లు నరకయాత అనుభవిస్తున్న ప్రజలు..





**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ లోని సంతోష్ నగర్ లో రోడ్లపై డ్రైనేజీ పొంగి పొర్లడంతో అధ్వాన్నంగా మారిన రోడ్లు నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు. వర్షాకాలం మొదలైన నాటి నుండి నేటి వరకు నడుములలోతు మురుగునీరు చేరినా పట్టించుకోని నాయకులు అధికారులు.ఒకవైపు దోమలు, ఈగలు, క్రిమికీటకాలు, విషపూరిత సర్పాలు మరోవైపు నీటిలో మునిగిన ట్రాన్స్ఫరంతో ప్రమాదం అంచులో ప్రజలు.ముందుచూపు లేకుండా కేవలం కమిషన్లను నొక్కేయడం కోసం డ్రైనేజీలు లేకుండానే సిసి రోడ్లను వేసి జేబులు నింపుకున్న నాయకులు.ప్రజలు ఎన్నిసార్లు నాయకులను అధికారులను కలిసి వినతి పత్రాలు అందించి తమ సమస్యలను చెప్పుకున్నా చర్యలు మాత్రం శూన్యం.ఇప్పటికైనా జిహెచ్ఎంసి మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ ఈ సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని కోరుతున్న ప్రజలు.

## రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు



**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్128 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ సతీమణిగా వారి వెంట ఉండి కష్టనష్టాలను ఓర్చుకొని వారికి అండగా నిలిచిన గొప్ప త్యాగ మూర్తి వారు పై చదువుల కోసం విదేశాలకు వెళ్ళినప్పుడు కుటుంబ బాధ్యతను తన బాధ్యత గల నడిపించిన ఆదర్శ మహిళ త్యాగం ఓర్పు విధేయతకు వారు ఉదాహరణ రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి ఫోటోకు దండ వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్కసంపత్, ఇంజపెల్లి రవికుమార్,మోరే రాజు, మరుపట్ల రాములు, సామర్ల సంపత్, ఎన్నిండ్ల శ్రీకాంత్ ,కుమ్మరి రవి మండల నాయకులు పాల్గొన్నారు.

## అవ్వ ఆశీర్వదించి గెలిపించండి..

మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తా..

12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి



**విజేత పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట కళావతి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ముంగిట బొట్టు పెడుతూ, "అవ్వ ఆశీర్వదించి గెలిపించండి... మీ ఇంటి ఆడబిడ్డగా సేవ చేస్తా" అంటూ ఓటర్లను హృదయపూర్వకంగా అభ్యర్థించారు. 12వ వార్డులో గంట కళావతి చేపట్టిన ప్రచారానికి ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. "ఎప్పటి నుంచో మమ్మల్ని కలుస్తూ మా సమస్యలను తెలుసుకుంటున్నావు... నీకే మా ఓటు" అంటూ పలువురు ఓటర్లు ఆమెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదిస్తే 12వ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ ఇంటి బిడ్డగా సేవ చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం,యూనిఫాం పంపిణీ



**విజేత, మామడ:** మండలం లోని కమల్ కోట గ్రామపంచాయితీ పరిధి లోని జమ్లానాయక్ తండా (శాంతినగర్) లో శనివారం రోజున పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ముత్యం రెడ్డి,పంచాయితీ సెక్రటరీ నవీన్ కుమార్,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ హాజరై పిల్లల చేత ఓనమాలు దిద్దించారు. పిల్లలకు యూనిఫాం పంపిణీ చేసిన అనంతరం అతిధులు మాట్లాడుతూ...అంగన్వాడీ కేంద్రంలో రెండు సంవత్సరాలు దాటిన పిల్లలను చేర్పించినట్లు అయితే పిల్లలకు అన్ని రకాల ఎదుగుదల ఉంటుందన్నారు. ఒక పూట సంపూర్ణ భోజనం తో పాటు అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుంది. అని తెలిపారు. అందరూ తమ తమ చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు.తదనంతరం అతిథులను శాలువాతో నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జేనాబాయి ఆయా, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం గ్రౌండ్ లెవెలింగ్ పనులు



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో గ్రౌండ్ లెవెలింగ్ పారిశుద్ధ్య పనులు శనివారం ప్రారంభమయ్యాయి. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజలు నిర్వహించిన అనంతరం పంచాయతీ సిబ్బంది ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలనుతొలగించడంతోపాటు రోడ్లు శుభ్రపరిచే పనులు చేపట్టారు.అదేవిధంగా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గ్రౌండ్ లో వేదిక వద్ద లెవెలింగ్ పనులు ప్రారంభించారు. మరో నాలుగు రోజుల పాటు ఈ పనులు కొనసాగనున్నాయి.

## తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీకి అబ్జర్వర్‌గా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 12, 13, 14, 15 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్వప్న, రాధికా శ్రీనివాస్, సబితా నగేష్, అన్నపూర్ణల విజయానికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి తూప్రాన్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ఘంటా శ్రీనివాస్ గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు ఎలక్షన్ రెడ్డి, నందాల శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి..






**విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ పరిధిలోని ఓల్డ్ రామంతాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా షాగా శ్రీధర్ , సభ్యులుగా చిట్టికల కృష్ణా, ముదిగొండ అరుణ్ సాయి,శేఖర్ పంతులు,సీమకండ్ల జంగయ్య, శిరీష్ గౌడ్,కాసరేల్ల శేఖర్ రెడ్డి, మెంగ శోభ,ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓ సురేందర్,ఎండోమెంట్ అధికారి ప్రణీత్ సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి,మహ్మద్ తౌఫిక్, రఫిక్,మేడిపల్లి విశాల్ రెడ్డి,నామ్ రాజి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,కంది శ్రావణ్ రెడ్డి,బొడ్డు పల్లి రవి,జలీల్ పాషా,శామ్యూల్,ముత్యాల జంగయ్య,ముత్యాల బాబు,పెద్దిరాజు సందీప్ కుమార్, పంతులూరి భాస్కర్,సతీష్ గౌడ్,శిరీష్ గౌడ్,విజయ్, కె. స్వామి, కాశీం గౌడ్,నాగమల్లయ్య,కాశమల్ల శంకర్, శంకర్ గౌడ్, బెస్త భాస్కర్, చింటూ, సచిన్, సలీం, రామ్ రాజు,నయీం, మెంగా రవి, సంతోష్, పెంటయ్య, యాదగిరి రెడ్డి, జంగా రెడ్డి,సంధ్య రాణి, అంబిక, గాయత్రి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ లోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు డీఈఓ జి. నిక్షిత్, ఎంఈఓ గా ఎన్. దుర్గాప్రసాద్ హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ గా బి. అరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వయంపాలన దినోత్సవంలో భాగంగా భవిష్య, లాస్య, శ్రద్ధ, యజ్ఞశ్రీ, జ్ఞానశ్రీ, రాకేష్, రోహిత్, మల్లికార్జున్, దీక్షిత, నవ్యశ్రీ, అభిగ్న, హర్షిణి, రుద్ర, నిహాల్, మధు తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ క్రాంతి లాల్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జైహింద్ రెడ్డి, శ్రీనివాస్, లు విద్యార్థులను అభినందించారు. స్వయంపాలన ద్వారా విద్యార్థుల్లో నాయకత్వగుణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని వారు తెలిపారు.

## బైక్ దొంగ అరెస్టు

నాలుగు బైకులు స్వాధీనం



**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం కోమలాంచ గ్రామానికి చెందిన కుర్మా రాజశేఖర్ అతని సహచరుడు దుండగుల అశోక్ తో కలిసి గతంలో ద్విచక్ర వాహనాలు దొంగలించారు నిందితులు గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో బైకులు దొంగలిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు కురుమ రాజశేఖర్ పట్టుకొని విచారించగా అతని సహచరుడు దుండగుల అశోక్ తో కలిసి గతంలో పెద్ద శంకరంపేట్ లో నిజాంసాగర్ ఎల్లారెడ్డి మెదక్ ప్రాంతాలలో ఇద్దరు కలిసి బైక్లు దొంగలించినట్లు ఒప్పుకున్నారని పేర్కొన్నారు మరో వ్యక్తి అశోక్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సిఐ రేణుక రెడ్డి తెలిపారు వీరిద్దరూ కలిసి చాలా చోట్ల దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు పేర్కొన్నారు కుర్మ రాజశేఖర్ రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు ద్విచక్ర వాహనాల దొంగల్ని పట్టుకున్న ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి కానిస్టేబుల్ వినోద్ రామ్ సింగ్ సీఐ రేణుక రెడ్డి అభినందించారు.

## గణపురం గ్రామపంచాయతీ నాగ వీధిలో పారిశుద్ధ్య పనులు



**విజేత, గణపురం:** గణపురం గ్రామపంచాయతీ లోని నాగ వీధిలో గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాసుల ఆదేశాలతో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, పనులను దగ్గర ఉండి పరిశీలిస్తున్న 11వ వార్డు మెంబర్ పసునూటి సౌమ్య శంకర్, వార్డులోని ప్రజలు. గత కొంతకాలంగా మురికి నీరు పేరుకుపోయి దుర్వాసన దోమలతో ఇబ్బంది పడ్డామని ఈ పారిశుధ్య పనులతో దోమలు, దుర్వాసననుండి ఇబ్బంది తొలగిపోతుందని వార్డులోని ప్రజలు అన్నారు.

# మోటే వల్లయ్య మృతిపై దిగ్భ్రాంతి

దహన సంస్కరణకు 10,000 ఆర్థిక సాయం -తోటరామారావు.





**విజేత ఖమ్మం :** ఖమ్మం వెంకటేశ్వరనగర్ ప్రాంత స్థిర నివాసితుడు మోటె వల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం ఉదయం ఇంటి వద్ద పరమపదించారు. సమాచారం అందిన వెంటనే జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు తోట రామారావు వారి ఇంటికి వెల్లి వల్లయ్య కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులకు దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి తుది అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మోటే వల్లయ్య అంతిమయాత్రలో డివిజన్ కురుమ సంఘంనాయకులు మరియు నారి అయిలయ్య, మిర్యాలగూడ సిపిఎం, సిపిఐ, నాయకులు,డివిజన్ బి ఆర్ ఎస్ యువ నాయకులు తోట రమేష్, కిషన్ నాయక్, కునుపురి మహేష్, మధు,మురళి,వీరేందర్ రవీందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

బీఆరెస్ అభ్యర్థి ఆకారపు గౌతమీ రాజు





**విజేత, పరిగి :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణమూలోని 5వ వార్డ్ బీఆరెస్ అభ్యర్థి ఆకారపు గౌతమీ రాజు గుప్తా,ఇంటి ఇంటి ప్రచారం లో భాగంగా నన్ను మీ బిడ్డా గా ఆశీర్వదించి, బీఆరెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని, కోరారు. ఎప్పుడు మీకు అందుబాటులో ఉండి మీకు ఎ అవసరం ఉన్నా నేను వెంటే ఉండి అభివృద్ధి చేస్తాను, అని అన్నారు. మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ఒక్క బీఆరెస్ తోనే సాధ్యమని అన్నారు, కాంగ్రెస్ వచ్చి రెండేళు అయినా మన కాలనీలు అభివృద్ధి చెందాలేదాన్నారు. ఇ ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తూ బీఆరెస్ పార్టీ కారు గుర్తు కు ఓటేసి గెలిపించండి, అభివృద్ధి అంటే ఏందో చేసి చూపిస్తానని కౌన్సిలర్ అభ్యర్థి ఆకారపు గౌతమి రాజు, అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా అధికంగా మహిళలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తా

బిజెపి 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జక్క రవీందర్ రెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఒక అవకాశం ఇవ్వండి మీకు పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జక్క రవీందర్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ఆయన గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను. నాకు ఒక అవకాశం ఇవ్వాలని, నేను పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని, బిజెపి కమలం పువ్వుకు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని అయన ప్రజలను కోరారు. గతంలో కూడ ఈ వార్డులో కేంద్ర నిధులతో వార్డు అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. మున్సిపల్ కు వచ్చే 14 ఫైనాన్స్, 15 ఫైనాన్స్ నిధులను వినియోగించి, ప్రభుత్వపై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అయన తెలిపారు.

# ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో కీలక అరెస్టులు చేసిన ఏసీబీ అధికారులు

డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్,ఏ. సి. బి. ఖమ్మం రేంజ్.



**విజేత ఖమ్మం:-** ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, కొత్తగూడెం డివిజన్ కు చెందిన జామాయిల్ తోటల హార్వెస్టింగ్ పనులకు సంబంధించి లంచం డిమాండ్ చేసిన కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కీలక అరెస్టులు చేశారు. ఫిర్యాదుదారునికి లబించిన టెండరు సంబంధించి, యూనిట్ నెం. 8 నుండి 15 వరకు మొత్తం 32,000 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనులకు గాను, ఒక్క టన్నుకు రూ.90 చొప్పున మొత్తం రూ.28,80,000/- లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు నమోదయ్యాయి. అందులో భాగంగా, పెనగడప గ్రామం శివార్లలోని 9వ యూనిట్కు సంబంధించిన 3,900 టన్నుల యూకలిప్టస్ చెట్ల నరికివేత పనుల భవిష్యత్తు బిల్లుల ఆమోదం కోసం, టన్నుకు రూ.90/- చొప్పున మొత్తం రూ.3,51,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటున్న సమయంలో, ఫ్లాంట్ మేనేజర్ రాజేందర్ మరియు అతనికి సహకరించిన గోపాలకృష్ణ (సీతాయిగూడెం నివాసి)లను ఏసీబీ అధికారులు 03-01-2026 నాడు రెడ్ హ్యాండెడ్ గా అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలైన డివిజనల్ మేనేజర్ తాటి శ్రీ శ్రావణి అప్పటినుంచి పరారీలో ఉండగా, నమ్మదగిన సమాచారం మేరకు విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ వద్ద వుండగా ఆమెను పట్టుకొని, ఈరోజు అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేయనైనది.

# నేడు తాండూరుకు కేటీఆర్ రాక..!



పట్టణంలో రోడ్ షో విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపు






**విజేత, తాండూరు :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నేడు తాండూరుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వస్తున్నట్లు మాజీ. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. శనివారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం తాండూరుకు కేటీఆర్ వస్తున్నట్లు వెల్లడించారు. రేపు ఉదయం 9గంటలకు తాండూరు పట్టణంలోని ఇందిరా చౌరస్తాలో కేటీఆర్ రోడ్ షో ఉంటుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, డా.సంపత్ కుమార్, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి



తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

భారీ బైక్ ర్యాలీతో బయలుదేరిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి విజేత:-** మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కోరారు. శనివారం రోజున మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జరిగిన బైక్ ర్యాలీలో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 11 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను, పార్టీ బలపరిచిన ఒక సిపిఎం అభ్యర్థిని కలిపి మొత్తం 12 వార్డుల్లోనూ గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోత్కూరు మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులన్నీ బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయని.. రోడ్ల విస్తరణ, ట్యాంక్ బండ్ నిర్మాణం, డివైడర్లు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు వంటివన్నీ తమ ప్రభుత్వ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. రైతులకు గత మూడు సంవత్సరాలుగా రైతు బీమా అందించలేకపోయారని, ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామన్న హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల వద్ద డబ్బులు తీసుకుని టికెట్లు అమ్ముకున్నారని ఆరోపించారు. తమ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని హితవు పలికారు. కొందరు పోలీసులు కూడా అతిగా వ్యవహరిస్తున్నారని, రెండేళ్ల తర్వాత తాము అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు అందరి సంగతి చూస్తామని హెచ్చరించారు. 12 వార్డుల అభ్యర్థులను ఓటర్లకు పరిచయం చేస్తూ, వారిని ఆశీర్వదించి గెలిపిస్తే మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ ధర్మేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, మండలాధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తీపి రెడ్డి మెగారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, మహేంద్ర నాథ్, మరి అనిల్, మాటూరి బాలరాజు,గుండు వెంకట నర్సు, కూరపాటి రాములు,రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు- పోలీస్ కమిషనం



**విజేత ఖమ్మం:-** ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 9 తేది నుండి 13 వ తేదిన ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటించే వరకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హోంగార్డులు మరియు ఎస్ పి ఓ లకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ పరిధిలోఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ.పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

1. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం.
2. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు,తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం.
3. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.
4. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం.
5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం.

# ఆలోచించి ఆశీర్వదించి!! గెలిపించండి!!!

ప్రజా ఆశీర్వాదంతో యువకుల ఆత్మవిశ్వాసమే నమ్మకంగా మీ ముందుకు వస్తున్న పాలించేందుకు

కాదు..వార్డు అభివృద్ధి కొరకు...

నా గెలుపు మన వార్డు ప్రజల శ్రేయస్సు కొరకు మరియు యువత చైతన్య స్ఫూర్తికి ఆదర్శప్రాయంగా కావాలని ఆకాంక్షిస్తున్నాను..

14 వ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి శంకర్ ని గెలిపించండి..

హస్తం గుర్తుకే మన ఓటు..



**విజేత న్యూస్ జోగులాంబ గద్వాల జిల్లా:** గద్వాల జిల్లా కేంద్రంలోని 14వ వార్డు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ అభ్యర్థి బి శంకర్ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బి శంకరన్న మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అదేవిధంగా గద్వాల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. సన్న బియ్యం, రేషన్ కార్డులు, సబ్సిడీలో వంటగ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇలా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.14వ వార్డు అభివృద్ధి కోసం నాకు మరొక్కసారి అవకాశం ఇవ్వండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి వైపు నడిపించడం జరుగుతుంది...ఫిబ్రవరి 11వ తేదీ నాడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు హస్తం పై గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీ తో గెలిపించగలరని మనవి ఈ కార్యక్రమంలో గువ్వలదిన్నె జంబయ్య, ఇర్కిచేడు దిందప్ప, నర్సింలు, నర్సింలు, గోపి, యల్లప్ప.....కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి మోహిద్ పటేల్ ప్రచారం ...



**అక్షర విజేత : నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 12వ వార్డులో ఎంఐఎం అభ్యర్థి న్యాయవాది మోహీద్ పటేల్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి, పతంగ్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, 2020 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ, అప్పటి నుంచే వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. వార్డులోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. 12వ వార్డు ఓటర్లపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, ఈసారి ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సేవే తన లక్ష్యమని, గెలుపొందిన తర్వాత మరింత బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉద్యమకారుల సమావేశం

ఉద్యమకారుల డిమాండ్లపై ప్రభుత్వానికి హెచ్చరిక



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మలివిడత ఉద్యమకారుల సమావేశం శనివారం హెచ్ఎంటి నల్ల పోచమ్మ దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు తమ డిమాండ్లను స్పష్టంగా వినిపిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉద్యమకారులకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని, ఎన్నికలలో తగిన వాటా ఇవ్వాలని ఉద్యమ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల స్థలాలు, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యమకారులు హెచ్చరించారు. ఉద్యమాల చరిత్రను విస్మరించకుండా ప్రభుత్వాలు తగిన న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కస్తూరి బాలరాజు, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, గుమ్మడి మధుసూదనా రాజు, అశోక్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, రవీందర్ ముదిరాజ్ సహా పలువురు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహకారంతో రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తా

### జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**అక్షరవిజేత,రాయికల్:** ప్రలోభాలకు లోను కాకుండా మా అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి నా బాధ్యత అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పురపాలక సంఘ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికల్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం,వైశ్యాసంఘం, గుడేటి రెడ్డి సంఘం భవన మంటపలాలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా స్థానిక వార్డుల ప్రజలతో ఏర్పాటుచేసిన సమావేశాలలో జగిత్యాల ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్ పాల్గొని ప్రసంగిస్తూ రాయికల్ పట్టణంలో అన్ని అభివృద్ధి పనులకు నిధులుకేటాయిస్తానని, రాయికల్ పట్టణం పెద్ద చెరువు వేసవి కాలం వస్తే నీరు ఎండిపోయి బీటలు వారేదని ఇప్పుడు మేము డి 53 కెనాల్ వద్ద తూమును నిర్మాణం చేసి కెనాల్ ద్వారా రాయికల్ పెద్ద చెరువులోకి నీటిని విడుదల చేస్తున్నామని ఇప్పుడు చెరువు నిండుకుండలా కనిపిస్తుందని తెలుపుతూ,ఇప్పుడు ఎలా ఉందో రాయికల్ పట్టణ ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రలోభాలకు లోను కాకుండా మా అభ్యర్థులనుగెలిపించాలని అభివృద్ధి నా బాధ్యత. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే రాయికల అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి 5కోట్ల రూ.ల ఎస్.డి.ఎఫ్ నిధులు కేటాయించారని ఆ నిధులనుండి రాయికల్ అభివృద్ధికి నిధులు కేటాయించాం, అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. మేము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే రాయికల్ మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. అందరూ సొంత లాభం అని విమర్శ చేస్తున్నారని అలాంటి విమర్శలు రాయికల్ ప్రజలు నమ్మరని నా జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. రాయికల్ పట్టణంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామని భవిష్యత్తులో ఇంకా చేస్తామని ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయికల్ మున్సిపల్ కోఆర్డినేటర్ సాబీర్, రాయికల్ పురపాలక సంఘ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మోర హనుమాన్లు,గంద్రరమాదేవి, మచ్చ గంగానర్సు,ముక్కెర రాజేంద్రప్రసాద్,సింగని శారద, విప్పాజి సునీత మహేందర్, బాబు,ఎండిషాకీర్ ,పల్లికొండగంగాధర్, మోరధీరజ్ (రామ్మూర్తి) వార్డుల ప్రజలు,తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

స్పీకర్ కొండంత అండ

5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి అన్నారు. ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 5వ వార్డులో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. స్పీకర్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రచారం చేస్తున్నప్పుడు ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తిస్తున్నామని ఆమె తెలిపారు. వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. అనునిత్యం ప్రజల మధ్య తిరుగుతూ పరిష్కరించాల్సిన సమస్యలను తెలుసుకుంటున్నామని ఆమె చెప్పారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందిస్తానని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. మీ ఆడబిడ్డగా ఆదరించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు.

## పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

కూతురు పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో ఆవరణలో మొక్కలు నాటిన

మర్కుక్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ,వారి తమ్ముడి కూతురు అన్వుత వీరిద్దరి పుట్టిన రోజు ను పురస్కరించుకుని శుక్రవారం నాడు మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి వారు మొక్కలు నాటారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ కొండ బాలకృష్ణ జన్మదినం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు.బాలకృష్ణ,అన్వుత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే పాఠశాల అభివృద్ధికి గ్రామ నాయకులు,యువకులు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఐదో వార్డులో హామీల వరం



**మరిపెడ అక్షర విజేత ఫిబ్రవరి 07:-** మరిపెడ మున్సిపాలిటీ ఏదో వార్డులో హామీల వరాలతో గోరెత్తిచ్చిన అభ్యర్థి బోడ భాస్కర్ అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆదరించి అభ్యర్థించాలని ఆయన వేడుకున్నారు. వార్డులో మూడు వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.నాలుగో వార్డ్ అభ్యర్థి బల్లెం సురేష్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. టిఆర్ఎస్ హయంలో అభివృద్ధి చెందుతుందని మరిపెడలో 12 వార్డులు పైవాసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కూడా దక్కించుకుంటున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే



పలు వాటిలో ప్రచారం జోరుగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ కౌన్సిలర్ మాచర్ల భద్రయ్య రేఖ వెంకటేశ్వర్లు రేఖా నాగయ్య కొచ్చర్ల కరీం మిడతపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

అధికారం కోసం కాదు అభివృద్ధి కోసమే మీ ముందుకు వస్తున్నా

వార్డులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తా

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

బిజెపి పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి అన్నారు. శనివారం బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవారికి అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని అమె స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేస్తానని స్పష్టం చేశారు. మీ కుటుంబంలో ఒక వ్యక్తిగా ఉంటానని అన్నారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆమె అన్నారు. ప్రపంచం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తుందని తెలిపారు. కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 5వ వార్డుకు చెందిన బిజెపి పార్టీ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరాలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇంటింటి ప్రచారం






**విజేత వైరా:** వైరా మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ మరియు మిత్రపక్షాల సీపీఎం పార్టీ అభ్యర్థి లను వారి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్. ఆరు గ్యారెంటీలను హామీ చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాన్ని మరిచి, అవినీతి మరియు కమిషన్ ల వెంట పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, సీపీఎం పార్టీ నాయకుడు పోతినేని సుదర్శన్ రావు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మంజుల, బీఆర్ఎస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి కట్ట స్వరూప రాణి, కార్పొరేటర్లు కర్ణాటక కృష్ణ, మాజీ కార్పొరేటర్ మెచ్చా నరేందర్, పరమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్, బీఆర్ఎస్ నాయకులు కట్ట కృష్ణార్జున్ రావు, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, వనమా విశ్వేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాధార పంటల అభివృద్ధి పథకం పై రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**విజేత : నారాయణఖేడ్** నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగమ గ్రామం లో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో వర్షాధార పంటల అభివృద్ధి పథకం పై రైతుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి రైతు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. వర్షదార పంటల అభివృద్ధి పథకం గురించి మార్గదర్శకాలు అందించారు.



**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

వర్షదార పంటల అభివృద్ధి పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు పత్తి, కంది, పెసర వంటి పంటల సాగుతో రైతులకు లాభాలు పెరుగుతాయని, నాణ్య విత్తనాలు, ఎరువులు ఉపయోగించాలని సూచించారు.ఈ పథకం ద్వారా భూసారం కాపాడుకుని, అంతర్పంటలు వేసుకోవడం వల్ల దిగుబడి పెరిగి, ఆదాయం పెరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పత్తి, కంది, పెసర పంటలు సాగు – లాభాలు ఎక్కువ అంతర్పంటలు, బోదె పద్ధతి – తేమ రక్షణకు ఉపయోగం. రైతులారా, ప్రభుత్వ పథకాలు పూర్తి ఉపయోగించుకోవలని ఎమ్మెల్యే గారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు పట్లోళ్ల విఠల్ రెడ్డి మాజీ సర్పంచ్ బి వెంకట రెడ్డి పంచగామ గ్రామ సర్పంచ్ మరియు వ్యవసాయ అధికారులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరామదాసు 391 వ జయంతి వేడుకలు



**విజేత, గణపురం:** గణపూర్ మండలంలోని ధర్మారావుపేటలో శ్రీ రామదాసు భజన బృందం శ్రీ రామదాసు సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ రామదాసు 391 జయంతి వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాన్యపు సిద్దేశ్వర్ స్వామి ఆదేశానుసారం ఘనంగా నిర్వహించడం జరిగింది. జయశంకర్ జిల్లా బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యకతన శ్రీ రామదాసు జయంతి వేడుకలు ధర్మారావుపేట లో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ జయంతి సందర్భంగా గ్రామ విధులలో నగర సంకీర్తన చేయడం ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని కార్యక్రమ నిర్వాహకులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పి. ఓదెల మల్లయ్య తెలిపారు. నగర సంకీర్తన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, పూజారి రాజేందర్, గండు శ్రీనివాస్, భజన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆకుల దామోదర్, దూలం శంకర్ సేవ సమితి అధ్యక్షులు ఉపాధ్యక్షులు బెనికి రాజేందర్, పనికేల శివ కృష్ణ, మహిళా సంఘం అధ్యక్షులు పనికెలా వసంత , బస్వారాజుపల్లి అధ్యక్షులు కురిమిళ్ల తిరుపతి, కేశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాలమంచివారి మాతృ వందనం గురు వందనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**అక్షర విజేత: నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో మోహన్ జోషి,గురుపంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మాలమంచి మాతృ వందనం,గురు వందనం కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధవానంద సరస్వతి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. మాతృ--గురు సేవల గొప్పతనాన్ని ఈ కార్యక్రమం చాటిందని, సమాజంలో విలువలు నిలబెట్టేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ రావు,మాజీ సర్పంచ్ సంగప్ప,మాణిక్ రెడ్డి,అంజి రెడ్డి,రాములు, విజయ్,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కూక్ మండల కేంద్రం లో కొనసాగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ సీజన్ సిక్స్ టోర్నమెంట్




**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రం లో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ మర్కూక్ మండల ప్రీమియర్ లీగ్ సీజన్ సిక్స్ టోర్నమెంటు నిర్వహించారు.శనివారం రోజు మొదటి మ్యాచ్ పాతూరు,మర్కూక్ జట్లు తలపడగా మర్కూక్ జట్టు విజయం రెడవ మ్యాచ్ కాసిరెడ్డిపల్లి,శివారు వెంకటాపూర్ జట్లు తలపడగా కాశిరెడ్డిపల్లి విజయం .మూడవ మ్యాచ్ చేబర్తి ,గణేష్ పల్లి జట్లు తలపడగా చేబర్తి జట్టు విజయం వారికీ మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ 500 రూపాయలు అందజేశారు.నాల్గవ మ్యాచ్ వరదరాజపూర్ మర్కూక్ బి జట్లు తలపడగా వరదరాజ్ పూర్ విజయం సాధించింది.ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ 500 రూపాయలు అందించారు.గణేష్ పల్లి జట్టు కు మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ టీ షర్ట్స్ ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మర్కూక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య,మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్,అంగడి కిష్టాపూర్ సర్పంచ్ కొండల్ రెడ్డి,ఉప సర్పంచ్ లు సాయిని మహేష్,బొగ్గుట శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్,మర్కుక్ మాజీ సర్పంచ్ గారి భాస్కర్ వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, మర్కుక్ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్,క్రీడాకారులు రమేష్ హరిబాబు, కరుణాకర్, ప్రవీణ్, మల్లేష్, కార్తీక్, శ్రీను, రాజు, హర్షవర్ధన్ తదితరులున్నారు.

## 5వ టౌన్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాబోవు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు తొలగించే ప్రయత్నంలో భాగంగా శనివారం రోజున నిజామాబాద్ నగరం లో గల 5 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు టౌన్ పరిధిలో ఖిల్లా చౌరస్తా నుండి హష్మీ కాలనీ మీదుగా శాంతి నగర్ ఈద్గా వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో నిజామాబాద్ నగర ఎసిపి ప్రకాష్, సీఐ లు, ఎస్సై లు, క్యు ఆర్ టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, 5వ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ గడువు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు ఐ.డీ.ఓ.సీ(కలెక్టరేట్)లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. అదే విధంగా బోధన్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు బోధన్ మున్సిపల్ కార్యాలయంలో, ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో, భీంగల్ మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భీంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో నిమగ్నం అయి ఉన్న పోలీసు సిబ్బంది కూడా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కోవాలని అన్నారు.

## చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

7 వార్డు అభివృద్ధి లక్ష్యం

అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం చేస్తాం

7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి



**విజేత వి,కారాబాద్ ప్రతినిధి :** వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాత్రింబగళ్లు కృషి చేస్తానని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామకృష్ణారెడ్డి అన్నారు. శాసనసభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డుకు అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. శనివారం 7వ వార్డుకు చెందిన గుడుపల్లి మద్గుల్ చిట్టంపల్లి గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డులో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకొంటూ మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు పనిచేస్తానని ఆయన తెలిపారు. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉండే వ్యక్తినని తెలిపారు. వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తానని అన్నారు. నేను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి..

**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ మను చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ష్ట్రజూ://ఱజూతీ.వశ్రీఅస్త్రుఖు.ప్రశీజ.ఱఅ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# బిచ్కుందను మున్సిపాలిటీని చేసింది కాంగ్రెస్ పార్టీ

ముఖ్య అతిథి హాజరైన మెదక్ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్

ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ చౌక్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది అభ్యర్థులతో కలిసి ప్రచార సభ ఏర్పాటు చేశారు ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ గత పదిహేనేళ్లుగా పాలించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జుక్కల్ నియోజకవర్గానికి చేసేందేమి లేదని విమర్శించారు త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా జుక్కల్ నియోజకవర్గ ప్రజలను అంధకారంలోకి నెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు పదిహేనేళ్లలో కనీసం బిచ్కుందను మున్సిపాలిటీ చేయడం చేతకాని బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో జుక్కల్ నియోజకవర్గాన్ని కానీ, బిచ్కుంద పట్టణాన్ని కానీ పట్టించుకున్న పాపాన పోలేదని అసహనం వ్యక్తం చేశారు ఈరోజు ఏ మొహం పెట్టుకొని కేటీఆర్ బిచ్కుందలో ఎన్నికల ప్రచారానికి వస్తున్నాడని ప్రశ్నించారు.జుక్కల్ నియోజకవర్గంపై వాళ్లకు ఏ మాత్రం ప్రేమ చిత్తశుద్ధి లేదని కేవలం ఎలక్షన్స్ అప్పుడు మాత్రమే వాళ్లకు జుక్కల్ నియోజకవర్గం గుర్తుకు వస్తుందని,తర్వాత మళ్ళీ ఇటు దిక్కు కూడా చూడరని ఆవేదన వ్యక్త పరిచారు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జుక్కల్ నియోజకవర్గానికి ఏం చేసింర్రో, ఎన్ని నిధులు మంజూరు చేసింర్రో చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి, ప

# ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం



**విజేత, పినపాక :** పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్ కూడలి వద్ద లారీ--ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐలాపురం గ్రామానికి చెందిన వ్యక్తికి తృటిలో ప్రాణాపాయం తప్పింది.ప్రమాదంలో బాధితుడు స్వల్ప గాయాలతో బయటపడగా, స్థానికులు వెంటనే స్పందించి ఆయనను సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. రహదారి కూడళ్ల వద్ద వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో దుకాణాలు నిర్వహిస్తున్న వాహనదారులు రోడ్డుపై వాహనాలు నిలపకుండా చూసుకోవాలని ఎస్ఐ సురేష్ తెలిపారు. గతంలో డ్రైనేజ్ వరకు ఎటువంటి బోర్డులు కానీ, వాహనాలు నిలపవద్దని పంచాయతీ నుండి నోటీసులు సైతం జారీ చేసినట్లు తెలిసిందన్నారు. వాహనదారులు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ప్రమాదాలు తగ్గించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరగాలంటే సూపర్వైజర్లు, అసిస్టెంట్లు ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లెక్కింపు విధానం, లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్లు, బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు, కౌంటింగ్ టేబుల్స్ నిర్వహణ, రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు--అభ్యర్థులతో వ్యవహరించే విధానంపై స్పష్టత ఉండాలని తెలిపారు. ఏ సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. నాలుగు మున్సిపాలిటీలకు మొత్తం 31 కౌంటింగ్ సూపర్వైజర్లు, 62 కౌంటింగ్ అసిస్టెంట్లు నియమించామని, 26 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, సిబ్బంది ఉదయం 6 గంటలలోపు ఐడి కార్డులతో కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్స్ ఓట్ల లెక్కింపు రెండు దశల్లో---ప్రాథమిక, వివరణాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందిన వారికి మాత్రమే ఆర్వోలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎదురయ్యే పరిస్థితులపై జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రోడ్డు ఇరు వైపులా చెట్ల పొదలు పెరిగి ఇరుకుగా మారిన రహదారి



**విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి నుండి వయా దేశరాజ్ పల్లి గ్రామాల మీదుగా ఉప్పల్ కు వెళ్లే రోడ్డు చెట్ల పొదలతో ఇరుకుగా మారింది. ఈ రహదారిపై ప్రయాణించే వాహనాలకు, రైతుల ట్రాక్టర్ లకు చెట్ల కొమ్మలు తగలడంతో ప్రమాదాలకు గురవుతున్నామని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుండా వెళ్లే బస్సు కు చెట్ల కొమ్మలు తగిలి బస్సు అద్దాలు పగలడమే కాక అందులో ఉన్న ప్రయాణికులకు కూడా చెట్ల కొమ్మలు తగిలి దెబ్బలు తాకడంతో ప్రయాణికులు గాయాల పాలవుతున్నారని ప్రజలు తెలిపారు. రోడ్డు ఇరుకు అవడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం ఉందని అంతేకాకుండా రోడ్డు బాగా గుంతలు పడి చెడిపోవడంతో వాహనదారులు భయం భయంగా ప్రయాణిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సమయంలో ఎలాంటి వార్త వినవలసి వస్తుందోనని వారు విచారం వ్యక్తం చేశారు.ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమతులు ప్రారంభించాలని, అలాగే రోడ్డుకి ఇరు ప్రక్కల ఉన్న చెట్ల పొదలను తొలగించాలని , స్నేహ సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే వెంటనే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరించారు. కానిపర్తి, దేశరాజ్ పల్లి గ్రామాల సర్పంచులు చొరవ తీసుకొని అధికారులు వెంటనే స్పందించేలాగా చేయాలని అన్నారు.

# ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు & అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గం

కల్హేర్ మండల పరిధిలోని మర్డి గ్రామం లో ఈరోజు ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు ఒ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**అక్షర విజేత :నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మహిళలలో రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నిర్ధారణకు ఉచిత పరీక్షలు, అవగాహన కార్యక్రమాన్ని నారాయఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేకంగా పాల్గొని, ప్రోత్సహించారు. తెలంగాణ ప్రభుత్వం, ప్రపంచబ్యాంకు సహకారంతో అమలు చేస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలకు ఉచిత పరీక్షలు చేసి, క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. ప్రారంభ దశలో కనుక్కునే వ్యాధిని చికిత్స చేస్తే పూర్తిగా నయం చేయవచ్చని డాక్టర్ సంజీవరెడ్డి గారు ప్రజలకు సూచించారు. మొబైల్ స్క్రీనింగ్ వాహనాల ద్వారా గ్రామాల్లోకి చేరుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా పేదలు, గ్రామీణ మహిళలకు ఉచిత ఆరోగ్య సేవలు అందుతున్నాయని, అందరూ పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. మీ ఆరోగ్యం మీ చేతే క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని, త్వరగా చికిత్స తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైద్యులు మరియు యెన్నం విజయలక్ష్మి సర్పంచ్, నరసింహా రెడ్డి జజజ మాజీ ఛైర్మెన్ మరియు మార్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ ఈ డి హెడ్‌లైట్లతో రాత్రి వాహనాల ప్రయాణం ప్రమాదకరం

నియంత్రణ చర్యలు చేపట్టాలి.

రవాణా శాఖ అధికారికి సామాజిక సేవ కులు కర్నే బాబురావు వినతి.



**విజేత,, పినపాక :** మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై రాత్రి సమయంలో వాహనాల నుంచి వస్తున్న ఎల్ ఈ డి హెడ్‌లైట్ల తీవ్ర కాంతితో రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని సామాజిక సేవకులు కర్నె. బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఈడీ లైట్లున్న వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని, లైట్లపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ మేరకు ఆయన భద్రాచలం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. రాజశేఖర్ రెడ్డి కి శని వారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో అనుమతి లేకుండా అధిక తీవ్రత గల ఎల్ ఈ డి హెడ్‌లైట్లను బొగ్గు లారీలకు, బస్ లకు, ద్విచక్ర వాహనాలకు, అమర్చడం విపరీతంగా పెరిగిపోయిందని తెలిపారు. కొన్ని వాహనాల్లో అమర్చిన ఫోకస్ ఎల్ ఈ డి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారుల కళ్లకు కొన్ని సెకన్ల పాటు ఏమీకనిపించకుండా చేసి,ప్రమాదాలకుదారితీస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి 7 గంటల తరు వాత వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారిందన్నారు. వాహనాల తయారీ సమయంలో అమర్చిన లైట్లు కాకుండా, వాటిని మార్చేసి బాగా వెలుగునిచ్చే ఎల్ ఈడీ లైట్లను వాడటంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతుందన్నారు. గతంలో హెడ్‌లైట్ల కాంతి అధికంగా ఉండకుండా సగం వరకు బ్లాక్ పెయింట్ లేదా బ్లాక్ స్టిక్కర్ తప్పనిసరిగా అమలు చేసిన నిబంధనలు ఉండేవని, ప్రస్తుతం అవి సడలిపోవడం వల్లే ఈ సమస్య తీవ్రమైందని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ఆర్టీఏ అధికారులు వెంటనే అనుమతి లేకుండా ఎల్ ఈ డి హెడ్‌లైట్ మార్పులు చేసిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అధిక వోల్టేజ్ లైట్లు వాడుతున్న వాహనాలపై ఫైన్, సీజ్ లేదా రెక్టిఫికేషన్ నోటీసులు జారీ చేయాలని కోరారు. అలాగే ప్రధాన రహదారిపై రాత్రి ప్రమాదాలు నివారించేందుకు పాత హెడ్ లైట్ నియమాలనుపునరుద్ధరించాలని, స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించారు. మరోవైపు డ్రైవర్ల లో అవగాహన పెంచేందుకు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశమని, తక్షణ చర్యలు తీసుకోవాలని మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ను కోరారు.

# ప్రజా ప్రభుత్వంతోనే పెబ్బేరు అభివృద్ధి



అధికార పార్టీకి ఓటేద్దాం..అభివృద్ధికి బాటేద్దాం..

పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసి, అవినీతి అక్రమాలకు పాల్పడే ప్రజా ప్రభుత్వం లోనే అహంకారుల మాటలు నమ్మకండి

రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం

మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది

ప్రతిపక్షాల మాటలు నమ్మితే పట్టణాల అభివృద్ధి కుంటుపడుతుంది

కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు





**విజేత రేవల్లి, వనపర్తి, ప్రతినిధి ;** జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని. ఆరవ వార్డు,ఏడు వార్డు,ఎనిమిది వార్డు,తొమ్మిది వార్డ్,పది వార్డ్,పదకొండు వార్డ్,12వ వార్డువార్డ్,వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆరో వార్డు అభ్యర్థి ం.కృష్ణయ్య , ఏడో వార్డ్ అభ్యర్థి శివన్న, ఎనిమిది వార్డు అభ్యర్థి ం. సత్యనారాయణ , తొమ్మిది వార్డు అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ గారిని, పది వార్డు అభ్యర్థి వీ. బాలరాజు గారిని, పదకొండు వార్డ్ అభ్యర్థి పర్వీనా బేగం ని, 12వ వార్డు అభ్యర్థి కే. లక్ష్మి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి , మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రావు తో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటుని ఆయన అన్నారు.పెబ్బేరు పట్టణంలో పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాల లోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు.పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టిసి లో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



**విజేత,,పినపాక :** పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలిపారు. శనివారం పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన మాట్లాడుతూ, ప్రాక్టికల్ పరీక్షలు రెండు స్పెల్స్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. వారం నుండి ప్రారంభమైన పరీక్షలు ఈనెల 11వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు కేజీబీవీ కళాశాల విద్యార్థులు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతున్నాయని, విద్యార్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుకు సన్మానం



**విజేత పినపాక :** పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం క్రాస్‌రోడ్ల వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన బాత్రూం సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గీదా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోతులు,కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటాం



**విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముది మాణిక్యంలో గ్రామంలో సర్పంచ్ బోయిని రమేష్ అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలు గ్రామసభలో చర్చించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్య కోతులు,కుక్కల బెడద ఉందని వీటిని పాలకవర్గం తో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే వీధి దీపాలు, పారిశుద్ధ్య సక్రమంగా నిర్వహిస్తామన్నారు అభివృద్ధిలో భాగంగా కొత్తగా రెండు వివో బిల్డింగ్స్ నిర్మాణం కోసం సభలో చర్చించడం జరిగిందన్నారు. కొత్తగా డ్రైనేజ్,ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, ఎలాంటి సమస్య లేకుండా గేట్ వాల్స్ రిపేర్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్,ఉప సర్పంచ్ పూదరి పరశురాములు, వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్, జగన్, మునీందర్, వేల్పుల శ్రీకాంత్, పరుశరాములు,రేణుక గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# డ్యూటీలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య

కుటుంబానికి కోటి రూపాయల చెక్కు అందజేత




**విజేత బాన్సువాడ 7 :** నిజామాబాద్ జిల్లా మోస్ర మండల కేంద్రానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య విధి నిర్వహణలో మృతి చెందగా, ఆమె కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం తరపున కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సౌమ్య కుటుంబ సభ్యులు వారి అమ్మ గాజుల చంద్రకళకు కోటి రూపాయల చెక్కును అందజేసి, వారి కుటుంబానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు సౌమ్య విధి పట్ల చూపిన ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ, ఆమె కుటుంబానికి తమ సంతాపాన్ని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓడిపోతామని భయంతో పోస్టర్లు చింపి తగలబెట్టారు

**చిల్లర రాజకీయాలకు భయపడేది లేదు.**

**బిజెపి 7వ వార్డు అభ్యర్థి ఆకుల సంతోష్ కుమార్.**





**విజేత, ఇబ్రహీంపట్నం :-** బీజేపీ గోడ పత్రికలు చించారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో బిజెపి అభ్యర్థి సంతోష్ కుమార్ ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా గత రెండు మూడు రోజులుగా 7వ వార్డు బిజెపి అభ్యర్థి సంతోష్ కుమార్ సీతారాంపేటలో వారి పార్టీకి సంబంధించిన ప్రచార గోడ పత్రికలను చించి పగలబెట్టారని దీనిపై పోలీసులు వెంటనే చట్టపరమైన చర్య తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రజలలో బిజెపి పార్టీ కి వస్తున్న స్పందనను తట్టుకోలేక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇలాంటి చర్యలకు పాల్పడ్డాయని ఆరోపించారు. పోలీసులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ మహేందర్ జీ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ అభినవ్ భాస్కర్, పో రెడ్డి అర్జున్ రెడ్డి, భోజ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సూరంపల్లి కాళిదాసు, నిన్ను గోవర్ధన్ రెడ్డి, నోముల కార్తీక్, చంద్రశేఖర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షిత రవాణా కోసం పటిష్ట చర్యలు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం చేగుంట రైల్వే గేట్ అండర్‌పాస్ నిర్మాణ పనుల సందర్భంగా వాహనదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక రహదారిని కలెక్టర్, చేగుంట తహసీల్దార్ మరియు చేగుంట ఎస్ఐతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేగుంట--వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (=ాదీ) పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యం కోసం తాత్కాలిక రహదారి నిర్మాణం జరుగుతోందని, అది వారం రోజుల్లో పూర్తయ్యే అవకాశముందని తెలిపారు. అనంతరం ట్రయల్ రన్ నిర్వహించి ప్రజల సురక్షిత రవాణాను పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ కు సన్మాన కార్యక్రమం





**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని గాలిపల్లి గ్రామ ఉపసర్పంచ్ రావుల శ్రీకాంత్ ను సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, వార్డ్ సభ్యులు శనివారం సన్మానం చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు త్రాగు నీరు ఇబ్బంది ఉందని పాఠశాల యజమాన్యం కోరగా ఉపసర్పంచ్ రావుల శ్రీకాంత్ వెంటనే స్పందించి సొంత ఖర్చులతో ఫిల్టర్స్ ఫిట్ చేపించారు. పాఠశాలలో పోల్స్ వేయించి బోర్డు రాపించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాలకు ఎంత ఖర్చు అయినా రంగులు వేయిస్తానని ఎల్లవేళలా సహాయం చేస్తానని శ్రీకాంత్ అన్నారు. సేవ చేయడమే నా ధ్యేయమని, బడి తో పాటు గుడికి కూడా సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉపసర్పంచ్ తో పాటు వార్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నిర్మల సంపత్ రెడ్డి, గోవికరి నరేష్, బోలుమాల వరలక్ష్మి అర్జున్, కొట్టెపల్లి పద్మ బాబు, సుదగోని శ్రీకాంత్, కర్రావుల శ్రీకాంత్, బట్టు స్రవంతి అరుణ్, ఆరుకుటి విజయలక్ష్మి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

**గ్రామ సభలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్**



**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (ఫిబ్రవరి 7):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ లు అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు సమస్యలను సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలు, వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టడం, సీసీ రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటుతో పాటు గ్రామ శివారులో నూతన బస్టాండ్ సమీపంలో అక్రమంగా ఏర్పడ్డ డబ్బాల తొలగింపులాంటి వాటికి గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందన్నారు.

# సీతరామ లక్ష్మణ్, ఆంజనేయ స్వామి, శ్రీకృష్ణ పరమాత్మ ఉత్సవ విగ్రహాలను ఒంటిమిట్ట రామాలయానికి తీసుకువెళ్లిన మెట్టుపల్లి టెంపుల్ కమిటీ






**విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి, 7) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామం భక్తాంజనేయ స్వామి టెంపుల్ నుండి సీతారామ లక్ష్మణ్ ఆంజనేయస్వామి మరియు శ్రీకృష్ణ పరమాత్మ ఉత్సవ విగ్రహాలను పవిత్రత కోసం ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయానికి, శనివారం ఉదయం 10 గంటలకు 32 మంది భక్తులు బస్సులో ,బయలుదేరి న మెట్టుపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామికమిటీ, టెంపుల్. కమిటీ అధ్యక్షులు పెండం రాజేందర్ మాట్లాడుతూ, టెంపుల్ లో గత 14 సంవత్సరాల నుండి వార్షిక పూజలు వైభవంగా నిర్వహిస్తున్నామని., ఫిబ్రవరి 21న 15వ వార్షికోత్సవం ఉన్నందున, ఈ సంవత్సరం ప్రత్యేకంగా పంచ లోహా ఉత్సవ విగ్రహాలను, దాతల సహకారంతో ప్రతిష్టిస్తున్నాము ,వేదమూర్తులు ఆదేశానుసారం విగ్రహాలను మొట్టమొదలుభద్రాచలం రామాలయంలో పూజ చేసినాము, రెండవది ఇల్లంతకుంట దేవస్థానంలో భక్తులు కోలాహలంగా ఉత్సవం జరిపినాము,, మూడవ యాత్రగా ఒంటిమిట్టకు బయలుదేరినారు, , మార్గమధ్యలో జోగులాంబ శక్తి పీఠాన్ని బ్రహ్మంగారిమఠం ,అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్, మరియు మహానంది టెంపుల్ చూసుకొని సోమవారం రాత్రి మెట్టుపల్లి కి చేరుకుంటారు,, గ్రామ క్షేమం కోసం లోక కళ్యాణం కోసం జరిపే వార్షికోత్సవంలో హోమాలు పూజలు జరుపుతున్నామని అన్నరు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌరవ సభ్యులు తిప్పిరెడ్డి కృష్ణ రెడ్డి, యార సమ్మయ్య, రాపర్తి సమ్మయ్య, కాసిడి ప్రభాకర్ రెడ్డి,ఆలయ పూజారి తుమ్మ కృష్ణమూర్తి, ముఖ్య అతిథులుగా మొట్లపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ నరహరి పద్మ వెంకట్ రెడ్డి వారి బృందం, మరియు భక్తులు మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి కోసం కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

**భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.**

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం నిర్వహించిన బిజెపి పార్టీ.**





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం పాత ఇబ్రహీంపట్నం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 4, 5, 17, 18, 19 వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ జిహెచ్ఎంసి 60వ డివిజన్ కార్పొరేటర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఇంచార్జి డా. దాస్యం అభినవ్ భాస్కర్ హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం వార్డుల పరిధిలో విస్తృతంగా ఎన్నికల ర్యాలీలు నిర్వహించి, అనంతరం ప్రతి వార్డులో పబ్లిక్ మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీజేపీ నాయకత్వంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి నరసింహ రెడ్డి, మహేశ్వర్ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ కాళిదాసు, మాజీ కౌన్సిలర్స్ నాయిని సత్యనారాయణ, టేకుల రాంరెడ్డి, బచ్చుగల రమేష్, నౌసు దాసు, నౌసు భాగ్యలక్ష్మి, ఎర్పుల సురేష్, నౌస్ మనీష్ కుమార్ , మస్కా రాజు, బీజేపీ అభ్యర్థులు కొండ్రు మనీల శ్రీనివాస్, చెరుకూరి మనిషా, సురేష్, నౌసు దాసు మస్కా స్నేహ, సహచర అభ్యర్థులు, వార్డు ఇంచార్జిలు, జిల్లా నాయకులు, మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

**రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్**




**విజేత,పాపన్నపేట :** సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని తపస్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా చీఫ్ వోడ్నాల రాజశేఖర్ హాజరై, మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానం అమలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, పి ఆర్ సి ను కమిటీని నివేదికను బర్గతం చేయాలని, పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. టెట్ రద్దు అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తామని, జిపిఎఫ్ వెంటనే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం ఆర్థికపరమైన అంశాలు నెరవేర్చకపోతే రాష్ట్ర రాజధానిలో ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిడ్డి ఎల్లం, జలా సిద్ధు, రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, దేశ్ భాస్కర్, చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి, ఆర్వి రామారావు,వెంకటస్వామి, జిల్లా కోశాధికారి మంగ నర్సిములు,సప్న శ్రీ,రేఖ సుజాత, ఉమాదేవి, భాగ్య, సాగరిక, అర్చన, రామచందర్, చక్రవర్తి, నాగిరెడ్డి,ఈగ కృష్ణ మూర్తి, పోచయ్య, మెట్టు శేఖర్, నాయన నరేందర్, రాజు, యాదగిరి, కొలవేణు, దుర్గాప్రసాద్, ప్రసాద్ రెడ్డి, బిక్షపతి, సంతోష్,అల్లం ఆంజనేయులు,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం

**సర్పంచ్ జంగ శిరీష**



**విజేత: చిగురుమామిడి :** గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామంలో సర్పంచ్ జంగ శిరీష ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.గ్రామంలో ఉన్న బోరు బావులు, వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు,గేట్ వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి, ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. పనిచేయని మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను సరిచేయాలని, గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి స్థాయిలో లేనందున కొన్ని ఇండ్లకు నీటి సరఫరా కావడం లేదు కావున ఇలా నీటి సరఫరా జరగని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు కలిసి పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి, పంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్ కుమార్, ఉపసర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, గీరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, మంథని ప్రియాంక, నాంపల్లి శిరీష, పేసరి ప్రమీల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# సారు పై అభిమానం తో కారు గుర్తు తో వస్తున్నా... ఓటు తో ఆశీర్వదించండి...! అశోక్ సిద్ధార్థ



**విజేత, మామడ:** యువత రాజకీయాల్లోకి రావాలని ప్రోత్సహించే మాజీ మంత్రి జోగు రామన్న ఆశీర్వాదం తో తొలిసారిగా ఆదిలాబాద్ పట్టణ పురపాలక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి 40 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని అంటున్నాడు.విజేత న్యూస్ తో కడదరపు అశోక్ సిద్ధార్థ మాట్లాడుతూ...రాజకీయ నేపథ్య కుటుంబం కాకున్నా స్థానికం గా పాలు యువజన సంఘాల అధ్యక్షుడి గా ప్రజా సేవ కార్యక్రమాలు చేసినవాడిగా పేరుందని, ఒక మధ్య తరగతి కుటుంబం లో పుట్టి పెరిగిన వాడిగా కుటుంబాల సాధక బాధలు పై అవగాహన కలిగి ఉన్నానని కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం ఉందని అన్నారు. కౌన్సిలర్ గా తాను విజయం సాధించి ప్రజలకు మరింత దగ్గరయ్యి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తూ పేరు నిలుపుకుంటానని వివరించారు. వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటు ను వృధా చేయకుండా తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తే చిరకాల సేవకుడిగా అందరివాడు గా ఉంటానని అన్నారు.

# జాలిగం రాకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం!

**ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై!!**




**విజేత, శివంపేట :** ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ జలిగం రాకేష్ రియల్ ఎస్టేట్ రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేరుస్తూ ఎంతోమంది ప్రేమ, ఆశీర్వాదం సపోర్ట్ కలిగిన వ్యక్తి ప్రజలకు తోడుగా నిలిచిన నేత పద్మనగర్ ప్రజల మనసు గెలిచిన విజేత ముఖ్యంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మరియుఎమ్మెల్యే వివేక్ గౌడ్ ఆశీర్వాదం కలిగిన నేత జలగం రాకేష్, త్వరలో జరగబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్ గా పోటీలో నిలుస్తున్న జలగం రాకేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మా నగర్ ఓటర్ మహాశయులకు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

# ఐదో వార్డులో బిఆర్ఎస్‌కు ఊపు

**గొడుగు రజిత గెలుపుకోసం చల్లా ఇంటింటి ప్రచారం**



**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని ఐదో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గొడుగు రజిత గెలుపును కాంక్షిస్తూ పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రత్యక్షంగా కలిసి బిఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత పరకాల పట్టణానికి నిధులు, సదుపాయాలు సమకూరాయని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు

# 5 వ వార్డు మున్సిపల్ అభ్యర్థి పున్న శైలజను గెలిపియండి

**దేవరకొండ మున్సిపాలిటీలో**

**కాంగ్రెస్ విజయం ఖాయం**

**అభివృద్ధి, సంక్షేమం, ప్రజల గౌరవం**

**కాంగ్రెస్ పాలనతోనే సాధ్యం**

**ప్రజల నమ్మకమే మా బలం**

**ప్రజల ఆశయాలే మా మార్గదర్శకం**





**విజేత, దేవరకొండ బీ** రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 20వ,15వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పున్న శైలజ వెంకటేశ్వర్లు జువేరియా తబస్సుం గెలుపును ఆకాంక్షిస్తూ,స్థానిక నాయకులు, డి సి సి జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత తో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి,ఎన్నికల నమూనా బ్యాలెట్ లో మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధిని సాధిస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత బలంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందన, ఆదరణ ఈ ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి అనంతరం దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్ల పంపిణి




**విజేత: హుస్నాబాద్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో గత మూడు నెలలుగా నిర్వహిస్తున్న కంప్యూటర్ బేసిక్ స్కిల్స్ పైన సర్టిఫికెట్ కోర్స్ నేటితో విజయవంతంగా ముగిసినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆధునాతన కంప్యూటర్ పరిజ్ఞానం పైన యువతి యువకులకు అవగాహన కలుగ చేయడంలో భాగంగా ఈ కోర్సును మన ప్రభుత్వ కళాశాల హుస్నాబాద్ నందు స్థానిక విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్ పైన పూర్తి అవగాహన కలగడమే కాకుండా కోర్సులో ఇవ్వబడుతున్న సర్టిఫికెట్ వారికి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మండల ఎంపీడీవో రామగిరి రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ స్కిల్స్ పైన అవగాహన కలిగి ఉండడం అత్యంత ఆవశ్యకమని ఇవి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని తెలియజేశారు. ఈ సర్టిఫికెట్ కోర్సు కు కన్వీనర్ డాక్టర్ వద్నాల చంద్రమౌళి తన నివేదికలో కోర్సుని 30 మంది విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారని తెలియజేశారు. కన్వీనర్ గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ చంద్రమౌళి, సహాయ కన్వీనర్లుగా వ్యవహరించిన శ్రీనివాస్, రమేష్ లను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా కమిటీ మాజీ ఛైర్మెన్ రాజారావు,ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ చేతులమీదుగా పదవ తరగతి విద్యార్థులకు సాక్షి దినపత్రిక వారి భౌతిక శాస్త్రం, గణితం స్టడీ మెటీరియల్ ను అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరు స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని పరీక్షలలో మంచి మార్కులతో ఉతీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు అరుణ,సుహాసిని, ఎంఆర్పి సీఓ అనిల్ చారీ,స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, కృష్ణ,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు నదరి రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరాం శెట్కార్, ప్రధాన కార్యదర్శి శ్రీను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం




**విజేత, ములకలపల్లి :** పూసుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయి సంస్కార్ ఫౌండేషన్,స్వేచ్ఛ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించబడింది. రిసోర్స్ పర్సన్ శంకర్ టీచర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రస్తుత కాలంలో డిజిటల్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ఎలా వెలికితీయాలి మరియు ఆధునిక సాంకేతికతను చదువులో ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పదవ తరగతి 32 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. అలాగే 50 మంది విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ వస్తువులను అందజేశారు. విద్యార్థుల కోసం చిత్రలేఖనం మరియు క్విజ్ ప్రోగ్రాంలను నిర్వహించగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా తమ ప్రతిభను చాటారు.సేవా దృక్పథంతో విద్యార్థుల వికాసానికి కృషి చేస్తున్న ఈ సంస్థల ప్రతినిధులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ చల్లా కోటయ్య, న్యాయవాది గోలి సందీప్ కుమార్, శ్రావణ్ కుమార్, కిరణ్, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల్ కల్వకోల్ గ్రామంలో చాకలి నాగలక్ష్మి కి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ ఇంటి పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్.బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ,మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పనులను సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ, ఆధ్వర్యంలో ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్ ,వార్డ్ సభ్యులు బొజ్జం శివకుమార్, తిరుమలి యాదయ్య, బొజ్జం మల్లేష్ గూడెపు కుమార్, కొండని శేఖర్, గుర్రంపల్లి మహేందర్, బొజ్జం శ్రీనివాస్, గ్రామపంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్, మరియు గ్రామ పెద్దలు ఆరడి వెంకటేష్, పులిమామిడి లక్ష్మినారాయణ గౌడ్, శాయిని జైపాల్ రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, బక్కని రాజు, కిష్టయ్య, రాఘవేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కార్నర్ మీటింగ్





**విజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ కార్నర్ మీటింగ్లో ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజల మనన పొందుతుందని ప్రజల కోసం బిజెపి పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిందని రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్ లో బిజెపి జెండా ఎగురవేయాలని కాషాయం జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వార్డు సభ్యులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు

# ఆర్మూర్ లో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విస్తృత ప్రచారం





**విజేత, ఆర్మూర్ :** ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కు ఓటేయాలని విజ్ఞప్తి అడుగడుగునా జీవన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ఆర్మూర్ పట్టణ ప్రజలు ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జీవన్ రెడ్డి ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకూ పలు వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ 'కారు' గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలిస్తేనే ఆర్మూర్ పట్టణం మళ్లీ అభివృద్ధిలో దూసుకుపోతోందని జీవన్ రెడ్డి ప్రజలకు స్పష్టంగా చెబుతున్నారు. శనివారం పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జీవన్ రెడ్డికి ప్రజల ఘన స్వాగతం పలికారు.పట్టణ ప్రజలతో మమేకమవుతూ జీవన్ రెడ్డి ప్రచారంలో ముందుకు సాగుతూ ప్రత్యర్థులకు ప్రత్యర్థులకు కొరకరాని కొయ్యగా మారారు. అన్ని వర్గాల ప్రజలు మేళతాళ్లాలతో పెద్ద ఎత్తున చేసిన స్వాగత ప్రదర్శన లలో ఓమహిళలు నృత్యాలతో, యువకులు బైక్ ర్యాలీలతో పాల్గొంటుండటంతో వార్డులన్నీ గులాబీ మాయమై కోలాహలంగా కనిపించాయి.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి ఆర్మూర్ మునిసిపల్ పీఠాన్ని బీఆర్ఎస్ కు కట్టబెట్టాలని అర్థించారు.2వ వార్డ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దరావత్ మోహన్, 3వ వార్డ్ లో రాచర్ల గౌరి నరేందర్, 23వ వార్డ్ లో ఆంపల్లి ప్రవీణ్ గౌడ్, 34వ వార్డ్ లో తూర్పు నీలిమా, 32వ వార్డ్ లో ధోండి సుఖేష్ వర్మ ,19వ వార్డ్ లోజన్నెపల్లి రజితరంజిత్ , 16వ వార్డ్ లో తాసిన్ అహ్మద్ తదితర బీఆర్ఎస్ అభ్యర్థు లకు మద్దతుగా జీవన్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొత్తం36 వార్డుల్లో గెలిచి ఆర్మూర్ మునిసిపాలిటీ పై గులాబీ జెండా ఎగురేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదిలావుండగా జీవన్ రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా వివిధ పార్టీలు, ప్రజా, కులాలకు చెందిన వందలాది మంది పెద్ద ఎత్తున ఆయన సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలావుండగా గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న జీవన్ రెడ్డి మునిసిపల్ పోరులో 'కారు' జోరు రోజురోజుకూ మరింత పెరిగేలా వ్యూహరచన చేస్తున్నారు.పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో గులాబీ సేన కదం తొక్కుతూ బీఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేయాలని కోరుతున్నాయి.

# 7వ వార్డులో బిఆర్ఎస్ ప్రచారానికి ఊపు

## స్థానికుడు నాగరాజునే గెలిపించాలి

## చల్లా ధర్మారెడ్డి



**విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 7వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి దుంపేటి నాగరాజుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, స్థానికుడైన నాగరాజు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని పేర్కొన్నారు. ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు ముందుండి ఆదుకునే నేస్తం నాగరాజు అని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులు 100 మాటలు చెబుతారని, కానీ మీ మధ్యే ఉండే అభ్యర్థి నాగరాజు మీ సమస్యలను నేరుగా పరిష్కరిస్తాడని స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇస్తూ, బిఆర్ఎస్ అభ్యర్థి దుంపేటి నాగరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు.

# ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన







**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఉచిత విద్యుత్తు,మహిళలకు బస్సు ఫ్రీ, ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లు, కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలు మనసులో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని అలాగే తమ ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 36 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో ఆర్మూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏ బి చిన్న ఇద్దరి నాయకత్వంలో 36 సీట్లకు 36 సీట్లు గెలవాలని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని వారిని కోరారు. ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో ప్రజల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేవేస్తే మున్సిపాలిటీ వల్ల అభివృద్ధికి మరిన్ని నిధులు ఇస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# కందుకూరు గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులుగా గడేల ప్రశాంత్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్. మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, సర్పంచ్ సరికొండ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కందుకూరు గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షునిగా గడేల ప్రశాంత్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ పదవి ఇచ్చినందుకు నాయకులకు. సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులుగా చురుగ్గా పని చేస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, పిసిసి ప్రచార కమిటీ సభ్యులు, సరికొండ మల్లేష్, బీసీ సెల్ మండల్ అధ్యక్షులు సరికొండ జగన్, కందుకూర్ ఉప సర్పంచ్. మమతా వెంకటేష్ గౌడ్, వార్డ్ మెంబర్స్ రాజశేఖర్ రెడ్డి, నరసింహ, రమేష్, కవిత జంగాచారి, గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా మాదారం విష్ణు, యూత్ అధ్యక్షుడిగా సిద్దు ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ ఫాయ్యు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

## 44వ డివిజన్ అభ్యర్థి బట్టు రాఘవేందర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరం అభివృద్ధి అన్న డివిజన్ అభివృద్ధి చెందాలన్న బిజెపి పార్టీతోనే సాధ్యమని 44 డివిజన్ అభ్యర్థి బట్టు రాఘవేందర్ అన్నారు. శనివారం నగరంలోని 44వ డివిజన్ ముదిరాజ్ సంఘం చౌరస్తాలోని చందమామా ఆసుపత్రిలో వైద్యులు పార్వతి, చైర్మన్ బిలోజీ నాయక్ లను కలిసి రాఘవేందర్ ఓటును అభ్యర్థించారు. తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్లో నాణ్యమైన రోడ్లు వీధి దీపాలు ఏర్పాటు చేస్తానన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేస్తానని, ఐటిఐ గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ ప్రచారంలో నిరంజన్, దుర్గా కృష్ణ,శంకర్, శివ,తాటికొండ శంకర్, పవర్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయలేదు ఓటు అడగడానికి సిగ్గు ఉండాలి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిచ్కుందలో భారీ సభ



**అక్షర విజేత బిచ్కుంద :** బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల పైన నింద మోపడం సిగ్గు చేటు. హామీలు అమలు చేయడంలో టిఆర్ఎస్ పార్టీ విఫలం చెందిందని ఓటు అడిగే హక్కు లేదని తెలిపారు. ప్రజలారా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యేకి తగిన బుద్ధి చెబుతాం ఈ అరాచక కాంగ్రెస్ పాలనను అంతం చేద్దాం బిఆర్ఎస్ 12 మంది అభ్యర్థులను గెలిపిస్తే బిచ్కుంద మున్సిపాలిటీలోని మూడు గ్రామాలైన గోపన్ పల్లి, కందరపల్లి,దౌల్తాపూర్ గ్రామాల తీర్మానం చేసి గ్రామ పంచాయతీలుగా మారుస్తా నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తం మన నేస్తం

## తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనంకి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు సీతక్క, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ దినదినా భివృద్ధి చెందుతుందిఅని ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేస్తే బిఆర్ఎస్ - బీజేపీ నాయకులు చీకటి ఒప్పందలు కుదుర్చుకుని ముఖ్యమంత్రి పై ప్రభుత్వం పై అబద్దలను ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్షాలు అబద్దలానే అస్త్రాలుగా వాడుతున్నాయి, అభివృద్ధి మీదనే మా ఆరాటం ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పై చిత్తశుద్ధితో అప్పుల రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నాము, ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి, 10 సంవత్సరకాలంలో బిఆర్ఎస్ చేసింది ఏమిలేదు... ఇబ్రహీంపట్నంలో కనీసం ఒక ప్రభుత్వ ఆసుపత్రిని కూడా కట్టించలేక పోయారు. కూని ఆపరేషన్ తో ఆడబిడ్డల ప్రణాలను బలి తీసుకుంటే ప్రజాపాలనలో ఎమ్మెల్యే రంగన్న కృషి తో నేడు ఇబ్రహీంపట్నం లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కాబోతుంది. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి అభివృద్ధికి బాటలు వేయండి, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వడ్డీలు ప్రభుత్వం బ్యాంకులకు కడుతుంది. మహిళలకు చక్కటి చీరలను, పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చము, ఇందిరమ్మ ఇండ్లకు 5లక్షలతో పాటు మహిళా సంఘాలతో ముందుగానే 2 లక్షలవరకు రుణాలను ఇప్పిస్తున్నాం, కెసిఆర్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాము అన్నారు.



# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాము

## శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

## 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నేనావత్ జమునాబాయి కిషన్ నాయక్



**విజేతవికారాబాద్, ప్రతినిధి :** హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 6వ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జమునాబాయి కిషన్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 6వ వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. 6వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఓపెన్ సైడ్ డ్రైనేజీ ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణం చేపడతానని ఆమె స్పష్టం చేశారు. తండా ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. 6వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు.ప్రచార కార్యక్రమంలో నేనావత్ పరశురాం నాయక్ కేతావత్ రమేష్ నాయక్, రవీందర్ ,నాయక్, 6వ వార్డు గ్రామ పెద్దలు వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు సుమారు లక్ష బాకీ ఉంది

## రైతుబంధు రుణమాఫీ కాంగ్రెస్ ఇవ్వలేదు

## రోడ్ షో ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఆనంద్, పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి కోరారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని వాళ్లు సూచించారు. రైతుబంధు రుణమాఫీ చేస్తానని అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి గద్దె దించాలని వారు తెలిపారు. శనివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గల 2వ, 5వ, 11వ వార్డులలో రోడ్ షో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు రుణమాఫీ ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి మీ ఓటుతో బుద్ధి చెప్పాలని వారు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని వారు అన్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరువైందన్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన మంచి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి కొత్తవి ప్రవేశపెట్టకపోవడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు.2వ, 5వ, 11వ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు బర్మావత్ ప్రకాష్, పలుగుట్ట సత్యవేణి, ముడావత్ దేవమ్మ పాండు నాయక్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

